



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గురువారం 02 అక్టోబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08




# ఖరీఫ్ నష్టం మరచి రబీ ఆశలతో..

- జిల్లా రైతాంగాన్ని కాటేసిన ఖరీఫ్
- కేవలం 30 శాతమే పంటల సాగు
- సీజన్‌లో 415.5 మి.మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 382.6 మి.మీటర్ల నమోదు
- సెప్టెంబర్‌లో కురిసిన వర్షంతో తీరిన లోటు
- ఫలితంగా జిల్లా వర్షాభావ ప్రాంతాల జాబితా నుంచి తొలగింపు
- అక్టోబర్ 1 నుంచి ప్రారంభమైన రబీ సీజన్
- 3.63 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం.. అధికారుల అంచనా
- అత్యధికంగా బుడ్డశనగ సాగు..
- 1.50 లక్షల ఎకరాలకు పైగా సాగు
- విత్తన సేకరణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అధికారులు
- బుడ్డ శనగ, మినుము, నువ్వు, వేరుశనగ, పెసర కలిపి 45,759 క్వింటాళ్ల విత్తనాలకు ప్రతిపాదన
- ఇంకా లభించని ప్రభుత్వ అనుమతులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**ఖరీఫ్ సీజన్ ముగిసింది. సకాలంలో వర్షాలు పడక సీజన్‌లో జిల్లా రైతాంగం దారుణంగా దెబ్బతింది. జిల్లా వ్యాప్తంగా కేవలం 30 శాతం మాత్రమే పంటలు సాగయ్యాయి. దీంతో చాలా ప్రాంతాల్లో భూములు బీళ్ళుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా రైతులు రబీ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. అక్టోబర్ 1 నుంచి రబీ సీజన్ ప్రారంభమైంది. అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాప్తంగా అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భూములు దుక్కులు దున్ని రబీ పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. 3.63 లక్షల ఎకరాల వరకు పంటలు సాగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి అధికారులు రబీ ప్రణాళికను సిద్ధం చేసి సబ్సిడీ విత్తనాల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం.**

**జూన్ మొదటి నుంచి ప్రారంభమైన ఖరీఫ్ ముగిసింది.** నాలుగు నెలల సీజన్ సమయంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో జిల్లా రైతాంగం కుదేలైంది. సీజన్ మొత్తంలో 415.5 మి.మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా 382.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. 7.9 శాతం లోటు వర్షపాతం కురిసినట్లు అధికారులు చెబుతున్నారు. సీజన్ మొదట జూన్, జూలై మాసాలతోపాటు ఆగస్టు పక్షం రోజుల వరకు జిల్లాలో వర్షాభావమే కనిపించింది. తరువాత పక్షం రోజులతో పాటు ముగిసిన సెప్టెంబర్‌లో మాత్రమే చెప్పుకోతగ్గ వర్షాలు కురిశాయి. అయితే అప్పటికే సీజన్ ముగియడంతో రైతులు పంటలు సాగు చేసేందుకు ముందుకు రాలేదు. కేవలం కేసీ కెనాల్‌తో పాటు బోర్లు, బావుల కింద మాత్రమే పంటలు సాగయ్యాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో 77,475 హెక్టార్లలో సాధారణ విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేశారు. కానీ, 30.33 శాతం మాత్రమే పంటల సాగు నమోదైయింది. సెప్టెంబర్‌లో కంది, పత్తి, ఆముదం, అలసంద వంటి పంటలను సాగు చేసుకోవచ్చని అధికారులు చెప్పినా రైతులు పెద్దగా ఆసక్తి చూపలేదు. మిగతా 2పేజీలో

## ఉల్లి రైతుల ఉసురు తగలకుండా చూసుకోండి

### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### డా.ఎన్ తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: ఉల్లి రైతుల ఉసురు తగలకుండా చూసుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, ఏపి సిఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని పెద్దలు అంటారన్నారు. అయితే ప్రస్తుతం ఉల్లి రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ..వార్త 2వ పేజీలో

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

2లో

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి






## ప్రభుత్వ వైద్యుల స్టేత్ డౌన్



- స్టెతస్కోప్ ప్రక్కన పెట్టి ఉద్యమ పథంలో పీహెచ్సీ వైద్యులు
- 3రోజుల నుంచి ఓపీ సేవల నిలిపివేత
- పేదల వైద్య సేవలకు ఆటంకం
- ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

2లో



బద్వేల్ పట్టణంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కాళికాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.




## మహిషాసుర మర్ధిని అలంకరణలో పార్వతి అమ్మవారు



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** కడప జిల్లా, పెండ్లిమర్రి మండలం శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము పొలతల నందు బుధవారం శ్రీ పార్వతి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఉభయదారులైన సి. మల్లికార్జున బాబు, రమణమ్మ సూపరింటెండెంట్, వారి కుటుంబ సభ్యులు వేదం పండితుల అధ్వర్యంలో శ్రీ మహిషాసుర మర్ధినికి ప్రత్యేక పూజలు చేయగా. అనంతరము ఆలయ కార్యనిర్వహణాధికారి యం. క్రిష్ణ నాయక్ తెలుగుదేశం పార్టీ నాయకులు శిరిగి రెడ్డి రాజారెడ్డి ఉభయదారులకు అమ్మవారి పసుపు కుంకుమ తీర్థ ప్రసాదాలు అందచేయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమములో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత

### జనసేన ఇంఛార్జి డా.హరీష్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జనసేన కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పనే అధినేత పవన్ కళ్యాణ్ దృక్పథం అని నియోజకవర్గ ఇంచార్జ్ డా.హరీష్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన భవిష్యత్ కార్యాచరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ పాత్ర తదితర అంశాలపై చర్చించారు. దసరా నుంచి పవన్ కళ్యాణ్ త్రిశూల వ్యూహం మొదలవుతుందని, ప్రతి కార్యకర్తను నాయకునిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, పవన్ భావ, సేవా భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నేతలు రాంబాబు, శిరీష్, వంశీ, శ్యామ్, మనోజ్, మల్లి, దేవా, జయచంద్రుడు, లక్ష్మణ, ఉదయ్, శివ, కళ్యాణ్, విజయ కళ్యాణ్‌లు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టీ- సూపర్ సేవింగ్స్‌పైన రైతులకు అవగాహన

### బద్వేల్ వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య



బద్వేల్ మేజర్‌న్యూస్ : గోపవరం లోని స్థానిక రైతు సేవకేంద్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారుల ఆధ్వర్యంలో బుధవారం సూపర్ జిఎస్టీ- సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ శాఖ ఏడి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రత్యేక చొరవతో వ్యవసాయం, అనుబంధ రంగాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులు మరియు పనిముట్లపై గతంలో ఉన్న 13జిఎస్టీ నుంచి ప్రస్తుతం 5 శాతానికి తగ్గించడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయ ట్రాక్టర్లు ,వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు అదేవిధంగా పరికరాలు మరియు పాల క్యాన్లు ,12 రకాల బయో పెస్టిసైడ్స్, పంటకోత మిషన్లు మొదలగు వాటిపైన సుమారు 7% జిఎస్టి తగ్గించడం వలన రైతాంగానికి ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా. ఈ కార్యక్రమంలో స్థానిక జిఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ యం విజయలక్ష్మి దేవి, మండల వ్యవసాయ అధికారి విజయరావులు మాట్లాడుతూ మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ రకాల వస్తువులు వాటిపైన విధించే జీఎస్టీ వివరాలు మరియు తగ్గించిన జిఎస్టి ప్రకారం రైతులకు లబ్ధి చేకూరే వివిధ రకాల సమాచారాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిఎస్టి ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, శ్రీనివాసులు, రాచాయపేట సర్పంచ్ నాగేంద్ర, వ్యవసాయ విస్తరణ అధికారిఓబయ్య, విజయ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ నష్టం మరచి.. రబీపైనే ఆశలన్నీ..

(మొదటి పేజీ తరువాయి)

సాగైన ఖరీఫ్ పంటల్లో కీలక వాణిజ్యపంటగా భావించే వేరుశనగ 1100 హెక్టార్లు మాత్రమే సాగైనట్లు తెలుస్తోంది. అలాగే పత్తి పంట సాధారణ సాగు 24,036 హెక్టార్లుకాగా ఇప్పటివరకు 3544.27 హెక్టార్లలో, సోయాబీన్ సాధారణసాగు 1030 హెక్టార్లు కాగా 52 హెక్టార్లలో, మినుము 3806 హెక్టార్లకు గాను 1602 హెక్టార్లలో మాత్రమే సాగైనట్లు తెలుస్తోంది. ఇలా జిల్లా వ్యాప్తంగా 30 శాతం పంటలు సాగై ఖరీఫ్ రైతులపై కొలుకోలేని దెబ్బకొట్టింది.

**జిల్లా రైతుల ఆశలన్నీ రబీపైనే..**

కాగా ఖరీఫ్‌లో దారుణంగా దెబ్బతిన్న జిల్లా రైతాంగం రబీ పంటల సాగుకు సిద్దపడుతున్నారు. అక్టోబర్ 1 నుంచి సీజన్ ప్రారంభమైనా మరో 10 రోజుల నుంచి పంటల సాగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఏడాది రబీసీజన్‌లో 3,63,664 ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేయగా సీజన్ ముగిసే సమయానికి 2,76,197 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు అధికారిక రికార్డుల ప్రకారం తెలుస్తోంది. దీంతో ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ఆ విస్తీర్ణం మేర పంటలు సాగయ్యే అవకాశం ఉనట్నుల్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధాన వాణిజ్య పంటగా జిల్లాలోని కడప, మైదుకూరు, కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, పులివెందుల నియోజక వర్గాల పరిధిలో బుడ్డశనగను అధికంగా సాగు చేస్తారు. 1.70 లక్షల ఎకరాల వరకు సాగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మినుము, వేరుశనగ పంటలు కూడా ఆశించిన స్థాయిలోనే సాగవుతాయి. ఆమేరకు అధికారులు రబీ ప్రణాళికను రూపొందించి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమకూర్చాల్సి ఉంది. జిల్లాకు అవసరమైన సబ్సిడీ విత్తనాలు కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే విత్తన సేకరణ ప్రారంభమవుతుంది. ప్రభుత్వానికి ఐదు రకాల విత్తనాలు కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఇందులో శనగ 41,412 క్వింటాళ్ళు, వేరుశనగ 3,115 క్వింటాళ్లు, మినుము 943, నువ్వు 83, పెసర 205 క్వింటాళ్ళు కలిపి మొత్తం 45,759 క్వింటాళ్ళు కోరినట్లు సమాచారం. మరి ప్రభుత్వం ఎప్పుడు అనుమతి ఇస్తుందో వేచిచూడాల్సిందే. ఖరీఫ్‌లో పంటలు సాగు చేయలేకపోయిన రైతులు రబీపైనే ఆశలు పెంచుకున్నారు. ఇప్పటికే వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్ని.. విత్తన సేకరణలో తలమునకలయ్యారు.

# ప్రభుత్వ వైద్యుల స్టేత్ డౌన్

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** కడప వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ గృహంనందు వైద్యాధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని మండల ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు చరవాణిలో మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) వైద్యులు స్టెతస్కోప్ కాసేపు పక్కన పెట్టి సమ్మె బాట పట్టారు. తొలి దశలో సోమవారం నుంచి ఓపీ సేవలు నిలిపివేశారు. ప్రభుత్వం నిరంకుశ వైఖరి వీడి న్యాయపరమైన తమ డిమాండ్లు నెరవేర్చకపోతే పూర్తి స్థాయిలో విధుల బహిష్కరణకు సైతం వెనుకాడేది లేదని హెచ్చరిస్తున్నారు. ప్రజల కోసం ఆలోచించి సమ్మె నిర్ణయాన్ని పలు మార్లు వాయిదా వేస్తూ వస్తే అది తమచేతకానితనంగా ప్రభుత్వం పరిగణించిందని మండిపడుతున్నారు. పిహెచ్‌సి వైద్యుల సమ్మె పరిష్కారం దిశగా ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే జిల్లాలోని పేదల వైద్య సేవలకు ఆటంకం కలగనుంది.సర్వీస్‌లొ ఉన్న మెడికల్ ఆఫీసర్లకు గతంలో 30 శాతం క్లినికల్, 50 శాతం నాన్ క్లినికల్ రిజర్వేషన్ ఉండేది. ప్రభుత్వం జీఓ నంబర్ 99 ద్వారా ఈ కోటాను 15, 30 శాతానికి కుదించేసింది.ఈ ఏడాది జీఓ నంబర్ 90 ద్వారా ఆరు బ్రాంచిల నిబంధన తెరమీదికి తెచ్చారు. దీని ప్రకారం, 15 శాతానికి కుదించిన క్లినికల్ సీట్ల రిజర్వేషన్ రేడియాలజీ, మెడిసిన్, సర్జరీ, పీడియాట్రిక్స్, గైనకాలజీ, అనస్థీషియా బ్రాంచి లకు మాత్రమే వర్తింపజేసింది. ఈ అన్యాయాన్ని వైద్యులు ఏడాది కాలంగా ప్రశ్నిస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. ఎంబీబీఎస్ చదివి వైద్యాధికారిగా నియమితు లైన వారు పీజీ చదువుకోవడానికి ప్రభుత్వం అనేక షరతులు పెట్టింది. రూ.50 లక్షల ష్యూరిటీ ఇవ్వాలని, కనీసం పదేళ్లు ప్రభుత్వ సర్వీసులో అదే హోదాలో పని చేస్తామంటూ బాండ్ రాయాలని చెబుతోంది. మేడిసిన్ చదివిన ఒరిజినల్ సర్టిఫికెట్లు కూడా ప్రభుత్వం తన వద్ద హామీగా పెట్టుకుంటోంది. వైద్య వృత్తిలో ఎదుగుదల లేదంటే పీజీ చదవడందేనికని పిహెచ్‌సిల వైద్యులు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేట్ సంస్థలో చేరే ఉద్యోగికి కూడా ఇన్ని కఠిన షరతులు ఉండవని వాపోతున్నారు. ఈ నిబంధనలు సడలించాలని కోరుతున్నా ప్రభుత్వం మనను కరగడం లేదు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న ఎంతో మంది వైద్యాధికారులకు 20 ఏళ్లుగా పదోన్నతులు లేవు. వారికి పదోన్నతులిస్తామని ఎన్నికల వేళ అసోసియేషన్ నాయకులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కింది. ఇప్పుడు ఆ విషయం ప్రస్తావిస్తే కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటోందని వైద్యులు చెబుతున్నారు. దీనిపై గళమెత్తిన పలు జిల్లాల సంఘ నాయకులను ప్రభుత్వ పెద్దలు నేరుగా బెదిరించారని ఆరోపిస్తున్నారు.కోవిడ్ వేళ అత్యవసర పరిస్థితిలో చేరి, ప్రాణాలకు తెగించి మరీ రోగులకు వైద్య సేవలు అందించిన తమపై కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వైద్యులు చెబుతున్నారు. 2020-22 మధ్య ఉద్యోగంలో వైద్యులకు ఇప్పటికీ రూ.58,500 మాత్రమే జీతం ఇస్తున్నారు. 2023లో నియ మితులైన ఫ్రెషర్లకు రూ.80 వేల నుంచి రూ.90 వేల పే స్కేల్ అమలు చేస్తున్నారు. ఇలా సీనియర్లు అన్యాయానికి గురవుతున్నారు. తమ జీతాలను తాజా పే స్కేల్ తో సమానం చేసి, పెండింగ్ జీతాన్ని నోషనల్ ఇంక్రిమెంట్ల కింద చెల్లించాలని కోరుతున్న ప్రభుత్వం పట్టిం చుకోవడం లేదు. గత ఏడాది ఇదే నెలలో వైద్యులు రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరిస్తామని అప్పట్లో కూటమి నాయకులు, అధికారులు చెప్పారు. తీరా నిరసన విరమించాక ఏమాత్రం పట్టించుకోలేదు. నాటి అనుభవంతో రగిలిపోతున్న మెడికల్ ఆఫీసర్లు ఈసారి అటువంటి మోసాలకు గురికాబోమని స్పష్టం చేస్తున్నారు. చంద్రన్న సంచార చికిత్స వాహనంలో తిరిగి సేవలందిస్తున్నందుకు ప్రతి నెలా అదనంగా రూ.5 వేలు చెల్లించాలని కోరుతున్నారు.గిరిజన ప్రాంతాల్లో పని చేస్తున్న వైద్యుల భత్యానికి 50 శాతం అదనంగా చెల్లించాల్సి ఉండగా దానినీ గాలికొదిలేశారు.నోషనల్ ఇంక్రిమెంట్ల కోసం ఫైల్ పెట్టినా ప్రభుత్వం తిరస్కరిస్తోంది. పైగా రిజెక్ట్ అయినట్లు చెబుతూ మభ్యపెడుతోంది. రాష్ట్రం విడిపోయి దశాబ్దం దాటినా ఇప్పటికీ స్థానికత వల్ల తలెత్తుతున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడం వైద్యాధికారులకు శాపంగా మారింది.

**దశల వారీ ఆందోళన**

ఈ సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ పిహెచ్‌సి వైద్యుల సంఘం (ఏపీపీహెచ్‌డీఏ) పిలుపు మేరకు వైద్యులు సమ్మె బాటపట్టారు. దీనిని దశల వారీగా నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఇందులో భాగంగా రెండు రోజులుగా నల్ల రిబ్బన్లతో వైద్యులు నిరసన తెలిపారు. అధికారిక వాట్సాప్ గ్రూపుల నుంచి వైదొలిగారు. సోమవారం నుంచి ఓపీ సేవలు బహిష్కరించమన్నారు. అత్యవసర సేవలు మాత్రమే అందిస్తారు.అక్టోబర్ నెల 1న ప్లకార్డులు చేబూని జిల్లా కేం ద్రంలో ర్యాలీ, ధర్నా నిర్వహిస్తారు. 2న విజయవాడకు దీక్షా యాత్ర నిర్వహిస్తారు. 3న నిరాహార దీక్షలు చేపడతారు. ఇన్ సర్వీస్ పీజీ కోటా సహా తమ సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలనే డిమాండ్‌తొ ఉద్యమించనున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని పీహెచ్సీ వైద్యుల సంఘం నాయకులు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు, తెలిపారు.

**అన్ని వర్గాల మద్దతు**

వైద్యాధికారులు సమ్మెకు అన్ని వర్గాల మద్దతు లభిస్తోంది. ఏపీ వైద్య విధాన పరిషత్ వైద్యులు, వైద్య సంఘాలతో పాటు నాన్ మెడికల్, పారా మెడికల్ సిబ్బంది సహకారం. అందుతోంది. సమస్యలు పరిష్కరించే వరకూ వెన కడుగు వేయం. ప్రజారోగ్యం పట్ల మాకున్న శ్రద్ధ ప్రభుత్వానికి లేదు. తక్షణమే సమస్య పరిష్కరం చాలా చర్యలు తీసుకోవాలి. ప్రజలు సహకరించాలి అని తెలిపారు. ప్రధాన డిమాండ్లుటైమ్ బౌండ్ ప్రమోషన్లు( గత 20-25 సంవత్సరాల నుండి ప్రమోషన్ లేక సేవలందిస్తున్న వైద్యాధికారులకు న్యాయం చేయాలి) ఇన్ సర్వీస్ పీజీ కొటాను పునరుద్ధరించడం (జీవో 99 రద్దు చేయాలి)నొషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి,స్థానికత్వం, పట్టణ వైద్యాధికారుల సర్వీస్ అర్హతల సమస్యలను పరిష్కరించడం మరియు ఇతర దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

## ఉల్లి రైతుల ఉసురు తగలకుండా చూసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు రావాలని కోరారు. క్వింటా ఉల్లి రూ.1200 లకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పడమే తప్ప కొనిందేమి లేదన్నారు. కమలాపురం, మైదుకూరులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు... కానీ ఇంతవరకు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. హెక్టార్ కీ రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని సిఎం, మంత్రి చెప్పారన్నారు. ఇంత వరకు జీఓ కూడా విడుదల చేయలేదన్నారు. అలాగే నష్టపరిహారం కర్నూలు జిల్లాలోని ఉల్లి కేనా లేదా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉల్లి రైతులకు వర్తిస్తుందా విషయంలో స్పష్టత లేదన్నారు. ప్రభుత్వం ఉల్లి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శేఖర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి నీరు, విద్యుత్, కాలువలు, రోడ్లు, రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉంచాలని, ప్రతి గ్రామంలోని తదితర సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు, వ్యవసాయ రంగంలోని వారికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వాణిజ్య శాఖ వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్లు, ఎంపిడివో సూర్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ గంగయ్య, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానేంద్ర, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పాలన కూటమితోనే సాధ్యం

### టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఏపి సిఎం చంద్రబాబుకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు లాంటివని, వీటి అమలు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అన్నారు. బుధవారం స్థానిక ఇమామ్ నగర్ ప్రాంతంలోని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగా వృధ్ధులు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ. 6 వేలు పెన్షన్ ఇస్తున్నట్లు వెల్లడించారు. విజనరీ కలిగిన నేత సిఎం చంద్రబాబు అని, ఆయన సారధ్యం లో రాష్ట్రం ప్రగతి వైపు నడుస్తోందన్నారు. దీంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో బిటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాబుషరీఫ్, భాస్కర్, ఇలియాస్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పట్ల సమీపంలో ప్రమాదంలో మృతుడు జయప్ప



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం పులివెందుల రూరర్ సీఐ ఎన్.వి. రమణ ఉత్తర్వుల మేరకు, లింగాల హెడ్ కానిస్టేబుల్ రాజు, మరియు కానిస్టే బుల్ మురళి వివరాల మేరకు, ఇప్పట్ల సమీపంలో బుధవారం 3:45 సమయంలో యాక్సిడెంట్ జరిగినట్టు ఆయన తెలిపారు. ఈ యాక్సిడెంట్‌లో జయప్ప, అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. వివరాల్లోకి వెళితే సింహాద్రిపురం మండలం పాత పల్లి గ్రామం నుండి ఐచర్ లో చీని కాయలు కోసుకుని చెన్నైకి వెళుతున్న ఐచర్, పులివెందుల నుండి ఎల్లనూరు మండలం సింగారం గ్రామానికి చెందిన జయప్ప (57) పులివెందుల నుండి తన గ్రామానికి వెళుతున్న మార్గమధ్యంలో ఐచర్ టూ వీలర్ ఢీకొట్టగా జయప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి బాడీని పోస్టుమార్టం కు హాస్పిటల్కు తరలించినట్టు సీఐ తెలిపారు. అలాగే డ్రైవింగ్ చేసేవారు ప్రతి ఒక్కరు టూ వీలర్ అయితే హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, పెద్ద వెహికల్ అయితే తప్పనిసరిగా సీటు బెల్ట్, పెట్టుకోవాలని ఆయన ప్రయాణికులకు తెలిపారు. ఎటువంటి పరిస్థితుల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేయొద్దని ఇంటి వద్ద నీకోసం ఎదురు చూస్తున్న,మీ భార్య పిల్లలు ఎదురు చూస్తుంటారు. వారిని మనసులో పెట్టుకుని అయినా మద్యం సేవించకుండా, టు వీలర్ అయితే హెల్మెట్ ధరించి, పెద్ద వెహికల్ అయితే సీటు బెల్టు పెట్టుకొని ప్రయాణం చేయాలని ఆయన ప్రయాణికులకు తెలిపారు.

## వార్డుల పునర్విభజన లోపాలను సరిదిద్దాలి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ వార్డు మెంబర్ జంగం భాస్కర్



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని వార్డు వార్డుల విభజనలో అధికారులు కొన్ని లోపాలను సరిచేయాలని కొత్తగా ఏర్పడిన 26 27 వార్డుల పరిధిలోని కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించామని మాజీ వార్డ్ మెంబర్ జంగం భాస్కర్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కమిషనర్ శేషఫణికి వార్డుల విభజన పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో వినాయక నగర్ లో 6, 7 వార్డులలో ప్రస్తుతం ఏర్పడుతున్న 26 27 వార్డుల పరిధిలో సర్వే నెంబర్లు ఇంటి డోర్ నెంబర్లు ఆధారంగా ఏర్పాటు చేయడంలో అధికారులు కొన్ని లోపాలు ఉన్నాయని తెలియజేశారు. 26 27 వార్డులను పునః పరిశీలన చేసి వార్డుల విభజనలో ఎటువంటి అనుచిత అడ్డంకులు లోపాలు లేకుండా చూడాలని కోరునట్లు తెలియజేశారు. వార్డులను పూర్తిగా సర్వే నెంబర్ల ఆధారంగా మాత్రమే కాకుండా ఇంటి నెంబర్లను చూసి వార్డుల విభజన చేయాల్సి ఉందన్నారు. కొత్త వార్డులో ఏర్పాటుపై సంతోషకరం వ్యక్తం చేస్తూ అధికారులు కూడా విభజనలో ఎలాంటి అవకతవకలు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలియజేశారు.

## పార్టీ కోసం పని చేసే వారిని టీడీపీ పార్టీ ఎప్పుడు మరిచిపోదు

### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఎప్పుడు మరిచిపోదని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. ప్రముఖ న్యాయవాది దాసరి బాబుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మం డలి డైరెక్టర్‌గా చంద్రబాబు నియమించిన సందర్భంగా బుధవారం దాసరి బా బు ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యేను కలిసి శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాసరి బాబు గత పది సంవత్సరాల నుండి పార్టీ కోసం నిజాయితీగా పనిచేసి నందుకె ఈ పదవి దక్కిందని తెలిపారు. కాబట్టి మా పార్టీలో కష్టపడే వారికి పదవులు తప్పకుండా వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం దాసరి బాబు మాట్లాడుతూ నాకు ఎమ్మెల్యే ఈ పదవిని ఇచ్చినందుకు ముందుగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి తప్పకుండా న్యాయం చేస్తానని, ఆయనకు ఎన్నడూ చెడ్డ పేరు తీసుకురానని దాసరిబాబు తెలిపారు. అలాగే మైదుకూరు నియోజకవర్గంలోని మరి కొంత మంది పదవులు అలంకరించబోతున్నారని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు యాపరాల లక్ష్మీనారాయణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ యాపరాల చిన్న, సిండికేట్ బ్యాంక్ చైర్మన్ పాశం మారుతి, సోమిశెట్టి గిరి, బండి అమర్నాథ్, తుపాకుల రమణ, దాసరి చిన్నబాబు, మన్యం రమేష్, మాజీ సర్పంచ్ చీకిరి వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## జువారిలో ప్యాకింగ్ ప్లాంట్ ప్రారంభం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వై. కోడూరు గ్రామం సమీ పంలో ఉన్న జువారి సిమెంట్ కర్మా గారంలో ప్యాకింగ్ ప్లాంట్‌ను బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి సాంప్రదాయ బద్ధంగా ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీలో పని చేస్తున్న ప్యాకింగ్ ప్లాంట్ లోని కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరింప చేయడానికి ముందంజలో ఉంటామని అన్నారు. కార్మికులు కూడా వారి విధి విధానాలను, భద్రత నియ మాలను పాటిస్తూ తమ విధులను తమ విధులను క్రమంగా వినియోగించు కోవాలని ఆయన సందర్భంగా కార్మికుల ఉద్దేశించి సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల కూటమి ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డి, సున్నపురాళ్లపల్లె సొసైటీ చైర్మన్ మల్లు గోపాల్ రెడ్డి కూటమి నాయకులు కత్తి ప్రతాపరెడ్డి, మేకల రాజా రెడ్డి, కోడూరు మల్లికార్జున రెడ్డి, పెదనపాడు శివారెడ్డి, రమేష్ రెడ్డి లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

## కోట్లూరులో అక్రమ మద్యం విక్రయాలు

### ఏఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఆకస్మిక దాడి..




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కోట్లూరు గ్రామంలో బుధవారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు, సిఐ రోషన్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు సద రు గ్రామంలోకి వెళ్లి, విశ్వసనీయ సమాచారం ఆధారంగా తనిఖీలు నిర్వహిం చారు, ఈ తనిఖీల్లో ఒక వ్యక్తి వద్ద ఎనిమిది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు, ఆయన్ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ విజయలక్ష్మి తెలిపారు, అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

## వాసవి క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు

### వాసవి క్లబ్ వనితకుమాజీ అధ్యక్షులకు కార్యదర్శులకు సన్మానం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో అక్టోబర్ 1వ తేదీ వాసవి క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపక దినోత్సవం సందర్భముగా ఆర్యవైశ్యక సంఘం మాజీ అధ్యక్షుడు కే.వి సుబ్బారావు మాట్లాడుతూ వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యు లు అత్యంత వైభవంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి అదేశాలు మెరకు అక్టోబర్ 1వ తేదీ బుధవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో బద్వేల్ వాసవిక్లబ్, వనితాక్లబ్ ఈ స్థాయికి వచ్చింది అంటే దాని మూల కారకులైనటువంటి వాసవి క్లబ్, వనితాక్లబ్ గత సంవత్సరం వరకు పని చేసినటువంటి అందరి అధ్యక్షులను ఒక వేదిక మీదకి తీసుకువచ్చి వారు వాసవి క్లబ్బు సేవలను ప్రజలకు వివరిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు వాసవి క్లబ్ వనిత క్లబ్‌ను ఈ స్థాయికి తీసుకురావడానికి వారు చేసిన కృషి, క్లబ్ స్థాయిలో చేసినటువంటి మంచి మంచి పనులను అందరితో పాలుపంచుకొని వారి యొక్క సూచనలు సలహాలు తీసుకుని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ఈరోజు విసీఐ వారు వారందరిని గుర్తించుకుని వారికి సన్మాన కార్యక్రమం చేయాలని భావించడం చాలా హర్షించదగిన విషయం అన్నారు. బద్వేల్ నందు వాసవి క్లబ్ మరియు వనితాక్లబ్ నందు గత సంవత్సరం 2024 వరకు పనిచేసినటువంటి పూర్వపు అధ్యక్షులు వారందరిని ఒక వేదిక మీదకి తీసుకువచ్చి వారి అందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గతంలో వాసవి వనిత క్లబ్ పదవులను అలంకరించి విరమణ చెందిన వారు అదేవిధం గా వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జయదశమి పండగ వచ్చిందంటే - పాలపిట్టను చూడాల్సిందే

### పాలపిట్ట విజయాలకు శుభాలకు చిహ్నం



**లింగాల మేజర్‌న్యూస్:** దసరా వచ్చిందంటే పాల పిట్ట చూడాల్సిందే అన్న పెద్దల సామెత విజయ దశమి రోజున ఈ పట్టణం చూస్తే ఎంతో అదృష్టం గా శుభప్రదంగా ఉంటుందని పెద్దల నమ్మకం దసరా వచ్చిందంటే జమ్మి చెట్టు ఎలా గుర్తుకొ స్తుందో పాలపిట్ట కూడా అలానే గుర్తుకొస్తుందని పెద్దలు అనేవారు. గుప్పదుండే ఈ పాలపిట్ట ఎంతో అందంగా ఉంటుంది. ఆ పాలపిట్టను దైవంగా భావించి రైతులు మొక్కుతా రు. విజయదశమి రోజున ఈ పిట్టను చూస్తే అంత శుభమే జరుగుతుందని చేపట్టిన పని విజయవంతంగా జరుగుతుందని పెద్దల నమ్మకం

**ఇంతకు ఈ పాలపిట్టను దసరా అప్పుడు ఎందుకు చూడాలి అంటారా**

పాండవులు అరణ్య అజ్ఞాతవాసాలను ముగించుకొని రాజ్యానికి తిరిగి వస్తుండగా ఈ పాలపిట్ట కనబడిందంట అప్పటినుండి పాండవులకు అంత విజయమే జరిగిందని వారి నమ్మకం అందుకే పెద్దలంటుంటారు విజయ దశ మి రోజున పాలపిట్ట చూడాల్సిందే దీని ప్రకారం దసరా పండుగ నాడు పాల పిట్టను చూడటం శుభసూచకం, దానిని చూడటం వల్ల అదృష్టం కలుగుతుం దని పెద్దలు నమ్ముతారు. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాష్ట్ర పక్షి. రైతులకు సహాయపడే పక్షిగా, పంటలను నాశనం చేసే పురుగులను తినేస్తుంది. దసరా పండుగ రోజున పాలపిట్టను చూసినప్పుడు, దానిని చూడటం వల్ల మంచి జరుగుతుందని, కోరికలు నెరవేరుతాయని, అదృష్టం వస్తుందని ప్రజలు నమ్ముతారు. ప్రాముఖ్యత శుభసూచకమని ఆనాటి పెద్దలు చెబుతుంటారు.

**అలాగే దసరా రోజు ప్రాముఖ్యత:**

దసరా పండుగ రోజున పాలపిట్టను చూడటం అనేది మంచి జరుగుతుందని మరియు అన్ని కష్టాలు తీరిపోతాయని నమ్మే ఒక ఆచారం ఈ పక్షులు రైతులకు చాలా సహాయకారిగా ఉండటం వలన, రైతులు దసరా నాడు వీటిని చూడటాన్ని వ్యవసాయ శ్రేయస్సుకు సూచికగా భావిస్తారు.

**పాలపిట్ట చూస్తే అదృష్టం అంటారు పెద్దలు**

దసరా రోజు న పాలపిట్ట కనిపించినపుడు, అది అదృష్టాన్ని తెస్తుందని, ఆర్థిక శ్రేయస్సును సూచిస్తుందని కొందరు పెద్దలు నమ్ముతారు.

**కొందరు పాలపిట్ట దైవమని అంటారు**

కొందరు పాలపిట్టను పరమశివుని ప్రతిరూపంగా భావిస్తారు. భూమి మీదకు వచ్చిన దేవదూతగా కూడా భావించబడుతుంది.

**పాలపిట్ట గురించి మరిన్ని విషయాలు**

ఇండియన్ రోలర్ లేదా బ్లూజాయ్ అని కూడా పిలుస్తారు. దీనిని "బ్లూ-బర్డ్" అని కూడా అంటారు.రోలర్ కుటుంబానికి చెందినది. మగ, ఆడ పక్షులు ఒకే లా ఉంటాయి, మెడ, పొట్ట భాగంలో ముదురు గోధుమరంగుతో తెల్లటి గీత లు ఉంటాయి. ఈ పక్షులు రైతులకు చాలా సహాయకారిగా ఉండటం వలన, రైతులు దసరా నాడు వీటిని చూడటాన్ని వ్యవసాయ శ్రేయస్సుకు సూచికగా భావిస్తారు.

# వెల్లాలక్షేత్రంలో దసరా ఏర్పాట్లు

## దేవిరిలతో స్వామి వార్ల ఉత్సవం

**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** త్రేతాయుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల పుణ్యక్షేత్రంలో విజయదశమి సందర్భంగా గురువారం సాయంత్రం 4 గంటలకు శమీవృక్ష దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి గంగా పార్వతీ సమేత శ్రీ భీమలింగేశ్వర స్వామి వార్ల ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు మంగళ వాయిద్యాలు మేళతాళాల మధ్య వెల్లాల సమీపంలోని శమీ దర్శనానికి వెళ్లడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వార్ల కృపకు పాత్రులు కావాలన్నారు

### బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలోగ్రామ దేవత



మండల కేంద్రమైన రాజుపాళెంలోని గ్రామ దేవత అంకాలమ్మ బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో బుధవారం భక్తులకు దర్శనం ఇచ్చారు గురువారం సాయంత్రం3గంటలకు దసరా విజయ దశమిని పురస్కరించుకుని గ్రామ దేవత అంకాలమ్మ గ్రామం సమీపంలోని పెద్దమ్మ గుడి వద్ద శమీ వృక్ష దర్శనాన్ని ఆలయ సేవా సమితి గ్రామ ప్రజలు ఏర్పాటు చేశారు అనంతరం గ్రామోత్సవం వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు

## చౌడమ్మ దేవాలయంలో వైయస్ మనోహర్ రెడ్డి విశేష పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్డు నందు 21 వ వార్డు నందు కొలువై ఉన్న చౌడమ్మ దేవాలయంలో మరియు సాయిబాబా ఆలయంలో దేవి శరన్నవరాత్రుల లో భాగంగా బుధవారం చౌడేశ్వరి దేవికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజ కైకర్యాల అనంతరం చౌడమ్మ అమ్మవారు పట్టు వస్త్రాలతో గజమాలతో ప్రత్యేక అలంకారంలో పదవరోజు రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా చౌడేశ్వరి ఆలయ నిర్వహకుల ఆహ్వాన మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డిలు, హాజరై చౌడేశ్వరి దేవికి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి దీవెనలు అందుకున్నారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణ ప్రజలకు ముందుగా దసరా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఇంట అమ్మవారి అనుగ్రహం వల్ల సిరిసంపదలు ఆయురారోగ్యాలు సకల శుభాలు కలగాలని అమ్మవారిని వేడుకుంటూ విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడమ్మ దేవాలయం ఆలయ నిర్వహకులు, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, కొంగనపల్లి మురళి, పాల్గొన్నారు.

## ఏటూరు రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో పెద్దమసల్ రెడ్డి పల్లె లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం కడప కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ పెద్ద ముసల్ రెడ్డి పల్లె లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏటూరు రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఏటూరు రామచంద్రా రెడ్డి "ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత సమర్థంగా, పారదర్శకంగా చేరాలనే దృక్పథంతో స్మార్ట్ రేషన్ కార్డుల అమలు జరుగుతోంది. లబ్ధిదారులకు సరసమైన ధరలకే నిత్యావసర వస్తువులు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం" అని తెలిపారు. అలాగే ప్రజల సంక్షేమానికి తమ పార్టీ తరఫున ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# సూపర్ జి ఎస్ టి- సూపర్ సేవింగ్స్ పైన రైతులకు అవగాహన కార్యక్రమం

### రైతుల జీవన ప్రమాణాలు మరియు ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వ నిర్ణయం.

### పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి.

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టి మరియు సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ప్రత్యేక చొరవతో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వివిధ రకాల వస్తువులు మరియు పనిముట్లపై గతంలో ఉన్న 13% జి ఎస్ టి నుంచి ప్రస్తుతం 5 శాతానికి తగ్గించడం జరిగింది ఇందులో ముఖ్యంగా వ్యవసాయ ట్రాక్టర్లు ,వ్యవసాయ యంత్రాలు, డ్రోన్లు, డ్రిప్ ఇరిగేషన్ మరియు స్ప్రింక్లర్లు అదేవిధంగా ఆక్వా కల్చర్ పరికరాలు మరియు పాల క్యాన్లు ,12 రకాల బయో పెస్టిసైడ్స్, పంటకోత మిషన్లు మొదలగు వాటిపైన సుమారు 7% జీఎస్టి తగ్గించడం వలన రైతాంగానికి ఎంతగానో లాభదాయకంగా ఉంటుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక జీఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు సంబంధించిన వివిధ రకాల వస్తువులు వాటిపైన విధించే జీఎస్టీ వివరాలు మరియు తగ్గించిన జీఎస్టి ప్రకారం రైతులకు లబ్ధి చేకూరే వివిధ రకాల సమాచారాన్ని క్లుప్తంగా రైతులకు వివరించారు ప్రస్తుతం తగ్గిన జీఎస్టి ప్రకారం కొనుగోలు చేయాలని ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే జీఎస్టీ అధికారులను సంప్రదించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు రైతాంగానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా స్థానిక మండల పశు



వైద్యాధికారి సుబ్బరాయుడు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా లబ్ధి చేకూరే వివిధ రకాల పథకాలను రైతులకు వివరించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ సూపర్ జీఎస్టి- సూపర్ సేవింగ్స్ పైన మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను రైతులకు చేర్చే దిశగా పూర్తి అవగాహన కార్యక్రమాల ద్వారా చర్యలు తీసుకుంటామని సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వారు కొనుగోలు చేసే సామర్థ్యం పెంచే దిశగా మరియు అధిక దిగుబడులు సాధించే దిశగా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచి వారి ఆదాయం పెరిగే దిశగా అవగాహన కల్పిస్తామని రైతులను ఉద్దేశించి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ ట్రాక్టర్లు మరియు వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు వాటి ధరలను ప్రదర్శించడం జరిగింది. కార్య క్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి ,మహేంద్ర ట్రాక్టర్ కంపెనీ ప్రతినిధులు రైతులు మారారు ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దని అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

### నేడు అన్న ప్రసాద కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మా లే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలు బుధవారంఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహి ంచారు. పదవ రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు, కుంకు మార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారు మహిషాసుర మర్దని అలం కరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు. గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పులివెందుల ప్రజలు అన్న దాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## 5న శ్రీరామ పాదుకలు నాటక ప్రదర్శన

**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** నాటక రంగ ప్రముఖులు , నంది అవార్డుల గ్రహీత, సవేరా ఆర్ట్స్ వ్యవస్థాపకులు దివంగత ఆలూరు వెంకటయ్య సంస్మరణ సభ సందర్భంగా ఈనెల 5 వ తేదీన ఆదివారం కడప కళా క్షేత్రంలో ఇంటాక్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, పోతుల ఓబులరెడ్డి కంచమ్మ సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్ట్, లయన్ ఖాసిం ఖాన్ ఆధ్వర్యంలో శ్రీరామ పాదుకలు నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఇంటాక్ కన్వీనర్ లయన్ కె. చిన్నపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్య పోటీలు కూడా నిర్వహిస్తామన్నారు విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు మెమెంటోలు ప్రదానం చేస్తామని తెలిపారు. పోటీలో పాల్గొన దలచిన వారు 9985172386 నంబర్ లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్ర పర్యాటక ఎక్సలెన్సీ అవార్డు పొందిన యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావుకు ఆలూరు వెంకటయ్య స్మారక పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. కళాభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రవీంద్రనాథ్ రెడ్డిని పరామర్శించిన బీటెక్ రవి




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలికి ఫ్రాక్చర్ అయి కోలుకుంటున్న బలపనూరు గ్రామానికి చెందిన వై. రవీంద్రనాథ్ రెడ్డి ని బుధవారం వారి స్వగృహంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పరామర్శించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరితగతిన పూర్తిగా ఆరోగ్యవంతుడ కావాలని ఆకాంక్షిస్తూ, రవీంద్రనాథ్ రెడ్డికి ఏదైనా అవసరమైతే అన్ని విధాల అండదండలుగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# జి.ఎన్.ఎం.ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**కడప టౌన్,మేజర్‌న్యూస్ :** 2025-26 విద్యా సంవత్సరానికి జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ ట్రైనింగ్ కోర్సు (3సంవత్సరాల కోర్సు) నందు ప్రవేశం నిమిత్తం అర్హులైన మహిళా, పురుష అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ శిక్షణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణ పాఠశాలలో ఇవ్వబడును. . ద్వారా ప్రవేశ దరఖాస్తుల ఆన్ లైన్ దాఖలు కన్వీనర్, మేనేజ్మెంట్ కోటా సీట్లు రెండింటి కొరకు దరకాస్తు చివరి గడువును ఈనెల 25 వ తేదీ వరకు పొడిగించబడింది. రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 500/- చెల్లింపునకు చివరి తేదీ: 25.10.2025 డౌన్ లోడ్ చేయబడిన దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ ఈనెల 25 వ తేదీ. తదుపరి సంబంధిత వివరాల కొరకు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి, కడప కార్యాలయము ను సంప్రదించగలరు. వివరమైన ప్రకటన ఆన్ లైన్ దరఖాస్తులకు అధికారిక వెబ్ సైట్ అనగా నందు లభ్యమగును.

## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** బుధవారం నాడు పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శిశు సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ లిఖిత గారు మాట్లాడుతూ,,,, గర్భవతులు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అలాగే డిప్యూటీ హెచ్ఈ.ఓ. ఏ. శ్రీదేవి గారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఎప్పటికి అప్పుడు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాలని తెలిపారు. అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిస్తు అంగన్వాడీ సూపర్వైజర్స్ కల్పన , శంషాద్ , భాగ్యలత మాట్లాడుతూ,, అందరికి చౌకగా లభించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు ముఖ్యంగా ఆకుకూరలు,, కూర గాయలు పప్పుదినుసులు, చిరుధాన్యాలు, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషణ కిట్ ను గర్భిణీలు, బాలింతలు తీసుకొని తిని తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఉపాధ్యా యులు అందరు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా టిడిపి నియోకవర్గ నేత మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ, నియోజక వర్గ ఇన్చార్జి యువనేత కొణిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు కలసపాడు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గత ప్రభుత్వం కంటే నేటి అధికార టిడిపి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలుగుదేశం పార్టీ నాయకుడు యువకుడు బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి సుజనా సచివాలయ సిబ్బంది, పాల్గొని లబ్ధిదా రులు అందరికీ అందుబాటులో ఉండి వారికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ పరిశీ లించారు. లబ్దిదారులకు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు అక్కివారిపల్లె కలసపాడు గ్రా మాలలో అన్నివర్గాల వారికి అండగా టిడిపి నేతలు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను పొందేందుకు కృషి చేస్తామని తేలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సలీం నారాయణ పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు మహా నవమి సందర్బంగా బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసియున్న శ్రీ దుర్గాదేవి సన్నిధానంలో శ్రీ ధనలక్ష్మి దేవి గా దుర్గమ్మ దర్శనం



# గాంధీనగర్ స్వస్తి నారి స్వస్తీ పరివార్ అభియాన్ కార్యక్రమం

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం గాంధీనగర్ నందు స్వస్తి నారి స్వస్తీపరివార్ అభయాన్ కార్యక్రమం జరగడమైనది. ఈ కార్యక్రమను మునిసిపల్ కమీషనర్ వి. వి. నరసింహారెడ్డి పర్యవేక్షణ చేయడమయినది. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, స్త్రీలకు రొమ్ము కాన్సర్, గర్భసయా ముకదారపు కాన్సర్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ గురించి వివరించడం జరిగినది, ఈ కార్యక్రమం లో గర్భవతులకు పౌష్టిఆహారం మరియు తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించడం, 11 నుండి 19 సంవత్సరాలు యుక్త వయస్సులో ఉన్న బాలికల నెలసరి సమ యములో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి , శానిటేషన్ పాడ్స్ ఎలా వాడాలో చెప్పడం జరిగింది. అభ ఐడిలు, వాక్సినేషన్ పెండింగ్ గురించి ,జాతీయ కీటక జనని వ్యాధిలు మలేరియా, డెంగీ ఫీవర్, చికెన్ గుణ్య, ఫైలరియా, జాతీయ కార్యక్రమాలు సంబంధించినటువంటి టీబి ముక్తభారత్ మొదలగు వాటి గురించి ప్రజలకు అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు గర్భిణీ స్త్రీల నిపుణులు, చిన్నపిల్లలు, దంత సంరక్షణ వ్యాధి నిపుణులు మరియు మొదలగు వారితో వైద్య సేవలు అందించడమైనది. ఈ కార్యక్రమం లో మాతా శిశు సంరక్షణ మొదలగు జాతీయ కార్యక్రమముల పైన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. శరత్ చంద్ర,డాక్టర్ సౌమ్య, డాక్టర్ వెంకట సుమన్,.డాక్టర్‌లక్ష్మి ప్రసన్న, స్త్రీ వ్యాధిల నిపుణులు, మరియు



దంత వైద్య నిపుణులు కంటి వ్యాధి నిపుణులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య,హెల్త్ సూపర్వైజర్ వి. శివరామిరెడ్డి, క్షయ వ్యాధి ముక్తభారత్ పర్యవేక్షకులు మరియు కౌమర బాలికల హెచ్ బి టెస్ట్ రక్త హీనత గురుంచి అవగాహనా కల్పించడమైనది. హెల్త్ అసిస్టెంట్ లు వీరి జనార్ధన్ రావు, శ్రీ రామయ్య, కె.వెంకటసుబ్బయ్య, ఎ ఎన్ ఎం ఎస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఐ సి డి ఎస్ సూపర్‌వైజర్ ,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పశువుల కొనుగోలు, పశు పోషణపై బీమా. అవగాహన కార్యక్రమం



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెలుగు కార్యాలయం నందు ఎస్. హెచ్. జి. సభ్యులకు లైవ్ స్టాక్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోబోయే సభ్యులకు పశుపోషణ పై,, భీమా పై పెండ్లిమర్రి పశు వైద్య అధికారి డాక్టర్ సురేష్ చే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.గొర్రెలు మరియు మేకల పై యూనిట్స్ ఏర్పాటు చేసుకునే సభ్యులు వాటికి వ్యాధులు రాకుండా చూసుకోవాలని రెండు వారాలు దాటిన పిల్లలకు నులిపురుగుల మందులు వేయాలని అప్పుడు పిల్లల ఎదుగుదల ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఏ.పీ ఎం. బాలస్వామి, వెలుగు సి.సి. లక్ష్మీదేవి, గంగిరెడ్డి,నాగభూషణం మరియు రామ నాగయ్య వి.వో. ఏ. లు రమణారెడ్డి,పుల్లయ్యలు పాల్గొన్నారు.

## జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి ఆకస్మిక తనిఖీ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డా. ఉమా మహేశ్వర్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ సమ్మె చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అందుబాటులో ఉన్నారా లేదా అని తనిఖీ చేయడం జరిగిందన్నారు.సమ్మె విరమించే వరకు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలకు ఇబ్బంది లేకుండా డెప్యూటేషన్ పై ఇక్కడికి వైద్యుడిని నియమించినట్లు తెలిపారు.అలాగే చెన్నూరు సచివాలయంలో వేస్తున్న టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలను,గర్భిణీ స్త్రీలకు ఇచ్చే టీకాలను క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. సిహెచ్ఓ ముని రెడ్డి,డా.మధు శేఖర్,హెల్త్ సూపర్ వైజర్ సుబ్బరామయ్య ఆయన వెంట ఉన్నారు.

# పర్యాటక రంగ కృషికి పట్టాభిషేకం

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలో పర్యాటక రంగానికి విశిష్టమైన కృషి చేసిన యోగివేమన విశ్వ విద్యాలయం లలిత కళల విభాగం అధ్యాపకులు డాక్టర్ కోట మృత్యుంజయ రావుకు పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు రావడం మన జిల్లా పర్యాటక రంగానికి పట్టాభిషేకం చేయడమేనని యోగి వైవియు పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక రంగ దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 27వ తేదీ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న మృత్యుంజయరావును వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం వారు బుధవారం సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఘనంగా సన్మానించారు. మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కోట మృత్యుంజయరావు ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలపై, ఆలయ శిల్పాలు, కుడ్య చిత్రాలు, హస్తకళలు మొదలైన వాటి విశిష్టతను చాటుతూ ఇప్పటికే 60 కి పైగా పరిశోధనాత్మకమైన వ్యాసాలు రాసి అనేక జాతీయ,అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణలు చేయడం విశేషమన్నారు. రచయితల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి ప్రసంగిస్తూ లేపాక్షి చిత్రకళపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్న మృత్యుంజయరావు మన జిల్లా పర్యాటక రంగ వైభవాన్ని చాటుతూ తెలుగు,ఇంగ్లీషు భాషల్లో పుస్తకాలు ప్రచురించి జిల్లా కీర్తిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. కడప రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, సనాతన ధర్మ సామూహిక ప్రార్థనా దేవాలయాల సంస్థ వ్యవస్థాపకులు కాల్వ సోమకళానాథరెడ్డి ప్రసంగిస్తూ విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా పనిచేస్తూ ఆయన పర్యాటక రంగానికి చేసిన సేవలకు



గుర్తింపుగా ఈ అవార్డు రావడం అభినందనీయమన్నారు. కొండూరు జనార్ధన రాజు, రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, చదలవాడ వెంకటేష్ లు మాట్లాడుతూ అధ్యాపకుడిగా, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ జాయింట్ సెక్రెటరీగా, ఇంటాక్, మానవతా సభ్యులుగా, కడప జిల్లా బాలోత్సవం ఉపాధ్యక్షులు గా మృత్యుంజయరావు చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, కందిమల్ల రాజారెడ్డి, రంగస్థలం నటులు మధుబాబు, శాసన పరిశోధకులు ఎన్.ముని కుమార్ మాట్లాడుతూ యోగివేమన విశ్వవిద్యాలయంలో లలితకళల విభాగాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ చిత్రకారులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదని తెలిపారు.పురస్కార గ్రహీత మృత్యుంజయరావు స్పందిస్తూ ఈ పురస్కారం నాకు మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో మన గండికోట గొప్ప పర్యాటక క్షేత్రంగా విరాజిల్లనున్నదని తెలిపారు

## తెలుగుగంగా ఆయకట్టు రైతు కోసం ఎస్ ఆర్ 1 ప్రాజెక్టు నుండి మొదలైన రైతు సేవా సమితి గ్రామబాట



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లాలో ఎస్ ఆర్ 1,ఎస్ ఆర్ 2, బ్రహ్మం సాగర్లతో 1.67. వేల సాగునీటి ఆయకట్టు కలిగి అసంపూర్తిగా ఉన్న తెలుగు గంగ ప్రాజెక్టు పంట,పిల్లకాలువల పూర్తి కోసం, అలాగే గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంలో రైతు సేవా సమితి మొదలెట్టిన గ్రామబాట కార్యక్రమం బుధవారం దువ్వూరు మండలంలోని చల్లబసాయపల్లి గ్రామం వద్దనున్న ఎస్ ఆర్ 1 ప్రాజెక్టు వద్ద నుంచి ప్రారంభించడం జరిగిందని రైతు సేవాసమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ తెలిపారు.బుధవారం గ్రామ బాటలో మండలంలోని చల్లబసాయపల్లె , చిన్న సింగనపల్లె, మనేరాంపల్లె , చింతకుంట గ్రామాలలో రైతులు, ప్రజలతో కలిసి తెలుగు గంగ ఆయకట్టు సమస్యతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు అందవలసిన పథకాలు ఏవిధంగా అందుతున్నాయని కూడా తెలుసుకోవడం జరిగింది. గ్రామాలలో రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నుంచి 6000 రూపాయలు మాత్రమే అందినదని రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్కరూపాయి కూడా అందలేదని అలాగే గత సంవత్సరం ప్రభుత్వం మండలాన్ని కరువు మండలాన్ని ప్రకటించిన రైతుకు ఎటువంటి లబ్ధి చేకూరలేదని,ఈ సంవత్సరం ఉల్లి పంట పండించిన రైతు పరిస్థితి దారుణంగా ఉందని పంటకు గిట్టుబాటు ధర కలిగించి కొనుగోలు చేసి ఆదుకోవాల్సిన ప్రభుత్వం హెక్టర్ కు ఉల్లిపంట రైతుకు రెండు లక్షల రూపాయలు ఖర్చవుతా ఉంటే కేవలం హెక్టార్కు 50 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని చెప్పి చేతులు దులుపుకుంటుందని రైతులు తెలియజేశారు. ఈ సమస్యలపై రైతులతో రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యల పైన రైతులందరూ ఐక్యమై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎదుర్కొని ప్రశ్నించాలని లేకపోతే రైతుల పరిస్థితులు దారుణమైతాయని అన్నారు. రమణ మాట్లాడుతూ మండలంలో గ్రామ బాట నిర్వహించిన తర్వాత తెలుగు గంగ పంట పిల్లకాలలో సమస్యలతో పాటు గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దువ్వూరు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ గ్రామబాట కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గకార్యదర్శి మాడిశెట్టి సహదేవుడు, సమితి దువ్వూరు మండల శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, సమితి నియోజకవర్గ సభ్యులు,చెక్ పోస్ట్ శ్రీనివాసులు, కోటయ్య గారి మురళి, రాజా అక్కిదాసరిరమేష్, మూలే రామాంజనేయరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, మిద్దె వెంకటరమణ, మొయిళ్ళ కాలవ నాగార్జున, కైపు భాస్కర్, చిన్న గులవలూరు శేఖరయ్య, చల్లబసాయపల్లె సంఘన లక్ష్మిరెడ్డి, గ్రామ బాటకు మద్దతుగా అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు భూమిరెడ్డిపల్లె నారాయణరెడ్డి, అప్పన్న గారి రామ సుబ్బారెడ్డి, ఇరగంరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, ఇరగంరెడ్డి రంగారెడ్డి, గువ్వల చెన్నారెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సద్వినియోగం చేసుకోవాలి



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాక్టర్లు, వ్యవసాయ ఉపకరణాల,పాడి రైతులకు సంబందించిన ఉపకరణాల పై జీఎస్టీని 5 శాతం వరకు తగ్గించాయని ఈ తగ్గింపును రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీదేవి,పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి లు సూచించారు.మండలంలోని చెన్నూరు రైతు సేవా కేంద్రంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర ఉపకరణాలు,స్ప్రేయర్ల పై జిఎస్టి 12 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 12 రకాల బయో పేస్టిసైడ్స్ 7 శాతం తగ్గించడం జరిగిందన్నారు.కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తగ్గించిన రేట్లకు కొనుగోలు చేసుకుని రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని తెలిపారు.అనంతరం పశువైద్యాధికారి మాట్లాడుతూ మిల్కింగ్ మిషన్లు మిల్కింగ్ క్యాన్లు పాల ఉత్పత్తులపై జిఎస్టి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి,సర్పంచ్ వెంకట సుబ్బయ్య,రెడ్డి నాగేశ్వరి,గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఆశయ సాధన ప్రధాని మోడీతోనే సాధ్యం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ ఆశయ సాధన ప్రధాని నరేంద్ర మోడీ తోనే సాధ్యమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ పార్కులో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ అక్టోబర్ 2, గాంధీజీ జయంతిని దేశ ప్రధాని పిలుపు మేరకు స్వచ్ఛత కోసం శ్రమదానం నిర్వహించినట్లు తెలిపారు. మోడీ ప్రధానిగా బాధ్యతనంతరం దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టాలని కోరడమైందన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు అనుగుణంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, బిజెపి నాయకులు దొంతుసుమన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి గురించి చర్చిద్దాం

### - హెచ్ఐవి ని నివారిద్దాం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణం లోని గాంధీ కూడలి,పూల అంగల్లువద్ద గల బస్టాండ్ లలోనూ, బిఎస్ ఎన్ ఎల్, ఆర్ టి సి, పాత బస్టాండ్ లలోనూ అలాగే పుర వీధులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఐ ఈ సి టెంట్ హౌస్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టెంట్ హౌస్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి వారు వివరిస్తూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాప్తి నివారణ పైన ప్రజలను చైతన్య పరుస్తూ, హెచ్ ఐ వి కి మందు లేదు అని, నివారణ ఒక్కటే మార్గం అని, ప్రతి చోట హెచ్ఐవి, ఎయిడ్స్ గురించి చర్చించుకొంటూ ఉండటం వలన కూడా హెచ్ఐవి వ్యాప్తి ని నియంత్రించవచ్చు అని అన్నారు. ఈ సందర్బంగా అయా ప్రాంతాలలోని ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తూ వివరించారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు సీడీఎస్ మేనేజర్ వల్లి, నగీన్ బాషా, అనురాధ, పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్టిఎఫ్ఐ టెట్ కేసులో సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు వేసిందీ - యుటిఎఫ్

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** ఐదేళ్ళ తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే తప్పనిసరిగా రెండేళ్ళలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుండి రిటైర్ కావాలని, ఐదేళ్ళ లోపు సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు కూడా ప్రమోషన్ కావాలంటే టెట్ పాస్ కావాల్సిందేనంటూ సెప్టెంబర్ 1వ తేదీన సుప్రీం కోర్టు సివిల్ అప్పీల్ నెం.1385/2025 మరియు సంబంధిత కేసుల్లో ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టిఎఫ్ఐ) పక్షాన జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి పేరిట న్యాయవాది సుభాష్ చంద్రన్ మంగళవారం రివ్యూ పిటిషన్ దాఖలు చేశారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి, ఎస్టిఎఫ్ఐ ఈసీ మెంబర్ బి. లక్ష్మి రాజా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 17న ఎస్టిఎఫ్ఐ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టుకు వెళ్ళి న్యాయవాదులతో చర్చించిన పిదప రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించటం జరిగిందని ఆ మేరకు దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులపైన ప్రభావం చూపనున్న తీర్పును సమీక్షించి సవరించాలని కోరుతూ సీఅర్ఎన్ నెం. ఎస్ సి ఐ ఎన్ 010567412025,డైరీ నెం. 56741/2025 30.09.2025 తేదీన రివ్యూ పిటిషన్ వేయటం జరిగిందన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం,ఎన్సిటిఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా వెంటనే రివ్యూ పిటిషన్లు వేయాలని ఏపి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్టిఎఫ్ఐ ఈసీ మెంబర్ బి.లక్ష్మి రాజా అధ్యక్ష,ప్రధాన కార్యదర్యదర్శులు మహేష్ బాబు,మాదన విజయ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

## క్రీడాకారులు ఎక్కువ. ఆడుకునేందుకు మైదానం లేక క్రీడాకా రుల ఆవేదన

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణ పరిధిలో క్రీడాకారులు ఆ టలలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో విజయాలు సాధిస్తూ బద్వేలు పెట్టడానికి పేరు ప్రతిష్టలు తెచ్చినప్పటికీ క్రీడలలో రాణించేందుకు క్రీడాకారులు ఆడుకునేందుకు మైదానం లేక క్రీడాకా రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బద్వేల్ పట్టణంలో క్రీడాకారుల కొరకై పట్టణంలో ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న మా మాటలు లెక్కచేయకుండా బుట్టదాఖలు చేయడం దుర్మార్గమని క్రీడాకారుల సమస్యలపై పట్టించుకునే నాయకులే లేరా అని పలువురు క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తారు. బద్వేల్ పట్టణ చుట్టుపక్కల పరిధి లో ప్రభుత్వ భూములు వేలాది ఎకరాలుకబ్జా అవుతున్న ప్పటికి అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారన్న రూ. క్రీడలలో నేషనల్ స్థాయిలో ఆడి బద్వేల్ పట్టణంపేరును నిలబెట్టగల సత్తా ఉన్న క్రీడాకారులకు క్రీడలు వాడుకునేందుకు స్థలం కేటాయించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి వీడి క్రీడాకారుల అభ్యున్నతికై సహకరించాలని వారు కోరుతున్నారు.ప్రభుత్వాలు మారిన క్రీడాకారులపై కనికరం చూపని ప్రజాప్రతినిధులు బద్వేల్ పట్టణము గ్రేడ్ -2 పురపాలికగా అభివృద్ధి పథాన పయనిస్తున్నాది, కానీ ఇక్కడ క్రీడాకారులకు మాత్రము ఎటువంటి పురోగతి సాధించలేదు. బద్వేల్ పట్టణము నందు వివిధ క్రీడల్లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులు ఉన్నారు. వీరు ఎటువంటి శిక్షణ లేకున్నా అత్యున్నతమైన నైపుణ్యాలున్నాయి. అలాగే యువ క్రీడాకారులు మంచి నైపుణ్యము కలిగినటువంటి క్రీడాకారులుగా ఎదగాలంటే పట్టణంలో మంచి క్రీడా మైదానం (స్టేడియం) ఏర్పాటు చేయాలని పట్టణంలోని క్రీడాకారులు అనేకమార్లు అధికారులను, రాజకీయ నాయకులను, కలిసి విన్నవించుకోవడం జరిగినది. కానీ అప్పటికప్పుడు చర్యలు తీసుకున్నట్లు హడావిడి చేస్తారు, తప్ప, స్థలాన్ని కేటాయించి క్రీడామైధానం ఏర్పాటుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పట్టణంలో క్రీడామైధానం ఏర్పాటుచేసినట్లయితే క్రీడల్లో నైపుణ్యాల వలన ఉద్యోగాల్లో నిరుద్యోగులకు అవకాశాలు మెరుగవుతాయి. పట్టణములో వివిధ రంగాల్లో స్థిరపడిన మాజీ క్రీడాకారులు ప్రైవేట్ క్రీడా మైదానాలలో క్రీడా పోటీలు ఏర్పాటు చేసి పెడతా బహుమతులు క్రీడలకు స్పాన్సర్షిప్ చేస్తూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రతిభ ఉన్నటువంటి అనేకమంది క్రీడాకారులు ప్రైవేట్ గ్రౌండ్లల్లో సాధన చేస్తూన్నారు. కానీ ఆ స్థల యజమానులు అనుమతి తీసుకుని ఆడవలసి వస్తుంది. వారు ఒకవేళ అనుమతి ఇవ్వకుంటే ఆటలాడటం చాలించుకోవాల్సి వస్తున్నది. ఇటీవల కోటవీధి నందు ఒక యువ క్రీడాకారుడు శిక్షణ కార్యక్రమమును ప్రైవేటు స్థలంలో 40 రోజులు నిర్వహించి మంచి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇలా స్థలాన్ని కేటాయించిన స్థలదాతలు ఉన్నారు. కావున బద్వేల్ పట్టణంలో ఉన్న అత్యున్నత అధికారులు, స్థానిక ప్రజా నాయకులు ఇప్పటికైనా స్పందించి క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసి వివిధ రకాల క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలని కోరుతున్నాము. అలాగే ఇప్పుడు క్రికెట్ క్రీడకుఅపారమైనటువంటి ఆదరణ ఉన్నాయి. కావున ప్రత్యేకించి క్రికెట్ ఆటకు పెద్ద గ్రౌండ్ కావలసి వస్తుంది. కావున క్రికెట్ మైదానం కొరకు ప్రత్యేకించి స్థలం సేకరణ చేసి, స్టేడియం ఏర్పాటు చేయదురని బద్వేల్ పట్టణంలోని క్రీడాకారులందరూవిన్నవించుకుంటున్నారు.

## రోడ్డెక్కిన మురుగు పట్టించుకోని అధికారులు



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** నగర పరిధిలోని వరద కాలనీ ప్రధాన రోడ్డు పై మురుగు ప్రవహిస్తూ స్థానిక ప్రజల రాకపోకలకు అసౌకర్యంగా మారి ంది. నెలల తరబడి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో మురుగు తొలగక మ్యాన్ హెూల్ నుండి మురుగునీరు పొంగి లోతట్టువైపు సీసీ రోడ్డుపై ప్రవహిస్తున్న పట్టించుకున్న నాథుడే లేదని, మురుగు దుర్గంధం నివాసాల్లో ఉండలేక పోతున్నామని రోడ్డు పక్క నివాస మహిళలు వాపోతున్నారు. వర్షాలు కురుస్తుండడంతో అపరిశుభ్రత తాండవిస్తుందని, దోమలు స్వైర విహారం చేయడంతో ఇంటా బయట చీకటి పడితే నిలువలేక ఉన్నామని, దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వినవ స్తున్నాయి. పర్యవేక్షించి ముడుగు నీరు తొలిగేవిధంగా చర్యలు చేపట్టింప చేయాల్సిన అధికారులు విధి నిర్వహణ నిర్లక్ష్యం వల్లే రోడ్డుపై మురుగు అపరిశుభ్రత తాండవిస్తుందని, అధికారుల నిర్లక్ష్యంపై కాలనీ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం మురుగు తొలగేల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో చండీ హెూమం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భక్తీ శ్రద్ధలతో చండీ హెూమాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. దసరా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వాసవి మాత గాయత్రీదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవిమాతకు ఐదు రకాల హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## - పంచాయతీ ఇఓకు వినతిపత్రం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మా కోరారు. బుధవారం స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డిని ఆమెతో పాటు జనసేన నేత హరీష్ లు కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ లు, వ్యర్థాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, వీటి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. వీటిపై విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, ప్లాస్టిక్ ని నివారించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరూ వేంపల్లె పంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుధ పూజ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** విజయదశమి పర్వదినం సందర్భంగా పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్,వైద్యులు డాక్టర్ సుకన్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అనన్య ల చేతులమీదుగా ఆపరేషన్ థియేటర్ నందు దుర్గామాత పూజ మరియు ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పూజా కార్యక్రమం లో ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సుహాసిని,శిరీష, రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హెడ్ నర్స్ లు, నర్స్ లు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ, సూపర్ సేవింగ్‌పై అవగాహనా ర్యాలీ

**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలపరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలోగల సభా భావనంలో వ్యవసాయ శాఖ అధికారి దేవి పద్మాలత ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పైన అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గతంలో వ్యవసాయ పరికరాల మీద ఉన్న జీఎస్టీ ఇప్పుడు ఎంత మేరకు తగ్గింది అనేది వివరించడం జరిగింది. వ్యవసాయ ట్రాక్టర్ల మీద గతంలో 12 శాతం జీఎస్టీ ఉండేదని ఇప్పుడు 5 శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. అదేవిధంగా ట్రాక్టర్ టైర్ల విడిభాగాల పైన. డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలు డ్రోన్ల పైన 12 రకాల బయో పెష్టిసైడ్స్ వీటన్నిటి మీద కూడా ఇప్పుడు జీఎస్టీ 5శాతం తగ్గించడం ద్వారా వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు గననీయంగా తగ్గి, తద్వారా రైతు కొనుగోలు శక్తి పెరగడం జరుగుతుందన్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చి వ్యవసాయ రంగం ఆధునికరణనను ప్రోత్సహిస్తుందని తెలిపారు.ప్రొద్దుటూరు డివిజన్ జి ఎస్టీ ఆఫీసర్ శోభా మాట్లాడుతూ జీఎస్టీకి సంబంధించి సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 19 వరకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.కేసీ కెనాల్ వైస్ చైర్మన్ గురివి రెడ్డి మాట్లాడుతూ జిఎస్టి తగ్గింపు వల్ల సామాన్యుడికి ఎంతో మేలు చేకూరుతుందని వీటి మీద ప్రతి ఒక్కరు కూడా అవగాహన పెంపొందించుకోవాలని సచివాలయ సిబ్బంది




అందరూ కూడా ప్రతి సామాన్యుడికి వివరించాలని తెలియజేయజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిఎస్టీ పామ్ ప్లేట్స్ పంపిణీ, వ్యవసాయ పనిముట్ల మరియు జిఎస్టీ బ్రోచర్ ను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ హరినాథ్, కేసీ కెనాల్ వైస్ చైర్మన్ గురివిరెడ్డి,ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, అల్లాడుపల్లి సొసైటీ బ్యాంకు చైర్మన్ నరసింహా రెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, చాపాడు బీజేపీ మండల ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, ఏఈవో స్వప్న , అన్నవరం వివిఎ చిట్టీ బాబు, రైతులు, ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ డ్రైనేజీ పనులు భేష్..

## పనుల వల్ల ప్రజలు వాహన దారులు బేజారు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో సిద్ధవటం రోడ్డు చికెన్ షాప్ ల వద్ద గత కొద్ది రోజుల నుంచి కాలువ పుడిక తీసే ప్రక్రియ భేష్ గా ఉన్నప్పటికీ. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పట్టా పగులు చేపట్టడం తో ప్రధానంగా ఆర్టిసి డిపోసమీపాన ఉదయం పూటనే పనులు చేపట్టడంతో ఆ మార్గాన వెళ్లే ప్రజలపై వాహనదారులపై ట్రాక్టర్ లతో డ్రైనేజీ కాలవలోని మట్టి తరలించేనెపద్యంలో ఇష్టానుసారీ రీతిలో డాక్టర్లలో లోడ్ చేయడం వలన అటు వెళ్లే వారిపై మురికి నీరు పడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రదాన రోడ్లు వెంబడి ట్రాక్టర్లు నుంచి జారిపడుతున్న మట్టి, మురికి నీరు వలన వాహనాలలో ప్రయాణించేవారు అదుపు తప్పితే జారుపడే అవకాశాలు ఎక్కువ ఉంటాయి ఆందోళన చెందుతున్నారు.గత మూడు రోజుల నుంచి రోడ్లపై బస్సులు లారీలు ఆటోలు తిరుగుతుండడంతో రోడ్లపై ఉన్న దుమ్ము ధూళి తో చికెన్ షాప్ నిర్వహిస్తున్న మాంసం దుమ్ము ధూళి అనడంతో అనారోగ్య ఫాలో అవుతాము కాబట్టి అధికారులు రాత్రివేళల పనులు చేయబడితే బాగుంటుంది ప్రజలు అభిప్రాయ పడు తున్నారు. ఇప్పటి కేన మున్సిపల్ అదికారులు తగు చర్యలు తిసుకోవలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.



# పులివెందుల నియోజకవర్గం నాయకులను, కార్యకర్తలను విస్మరించిన వైఎస్ జగన్

## నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా ఇవ్వాలి - 40 సంవత్సరాలు ఏక చక్రాధిపత్యంగా పైకెత్తిన ప్రజలే ఈరోజు మిమ్మల్ని దించారు - పులివెందులకు సమర్థవంతమైన ఇంకొక నాయకుడు కావాలి - రామ్మోహన్ రెడ్డి (చిత్తూరు బాబు)

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ నాయకులను కార్యకర్తలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి విస్మరించడంతో ఓటమిపాలయ్యారని, గత 40 సంవత్సరాలుగా బోయలు దేవుని పల్లకి ఏ విధంగా మోసారో అంతకన్నా ఎక్కువగా వయస్ కుటుంబాన్ని నియోజకవర్గ ప్రజలు నాయకులు కార్యకర్తలు, మోసారని రామ్మోహన్ రెడ్డి (చిత్తూరు బాబు) అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల నియోజకవర్గ నాయకులను కార్యకర్తలను విస్మరించడంతోనే నిన్న జరిగినటువంటి జడ్పిటిసి ఎలక్షన్లలో ఘోర పరాభరణం చెందడానికి కారణమన్నారు. పులివెందులలో నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా ఇచ్చే నాయకుడే లేరన్నారు. ఒక ఊరి నుండి మరొక ఊరికి పసల పోలిగాడు అన్నట్లు వేరే ఊరు వాళ్ళు వచ్చి పులివెందులలో ఓట్లు వేసుకుంటుంటే గత ప్రభుత్వంలో సంపాదించుకున్న నాయకులు కూడా బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. అదే నాయకులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చి ఉంటే బయటి ఊరు వాళ్ళు తిరిగి వారి ఊరికి వెళ్లేవారు కాదని ఆయన అన్నారు. ఇక్కడ ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఒక్కడే ఒంటరి పోరాటం చేస్తున్నాడని.ఎన్ని పనులను ఆయన ఒక్కడేచూసుకుంటాడని ఇక్కడ మీ కుటుంబం నుండి ఇంకొక నాయకుని తయారుచేసి నాయకులకు కార్యకర్తలకు అండగా ఉండే విధంగా చూడాలన్నారు. గత ప్రభుత్వంలో సంపాదించుకున్న నాయకులే కేసులకు భయపడి బయటకు రాలేక పోయారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పూర్తి భరోసా ఇస్తే వారంటే ఏమిటో నిరూపించుకుంటారన్నారు. ఇప్పటికే నాయకులు కార్యకర్తలు మనోధైర్యాన్ని కోల్పోయి ఉన్నారన్నారు. వచ్చే మున్సిపాలిటీ పంచాయతీ ఎన్నికల కైన వైయస్ కుటుంబం నుండి ఇంకొక నాయకుని వెలుగులోకి తీసుకొస్తే ఎంపీ అవినాష్ రెడ్డికి తోడుగా కూడా ఉంటారన్నారు. అలానే వదిలేస్తే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కూడా పులివెందుల పట్టు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే గ్రామాలలో పట్టణాలలో చర్చనీయాంశంగా ఎన్నికలు మారాయి అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మేలుకొని నాయకులను కార్యకర్తలను దగ్గరకు తీసుకొని వారికి భరోసా ఇవ్వాలని ఆయన కోరారు..



## శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారినీ దర్శించుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రితీష్ రెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శరన్నవ రాత్రుల మహోత్సవాల సందర్భంగా బుధవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితిష్ రెడ్డి దర్శించుకున్నారు. వీరికి అమ్మవారి శాల అధ్యక్షుడు అయ్యపు వెంకట సురేష్ బాబు, కార్యదర్శి సుంకు సురేష్ బాబు, కోశాధికారి దుగ్గి శెట్టి వెంకటేశ్వర్లు, యువజన సంఘం అధ్యక్షులు యాదాళ వెంకటసుబ్బయ్య పూర్ణకుంభంతో మేళ్ల తాళాలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఘనంగా శాలువాతో సన్మానించారు. అలాగే చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి నీ మైదుకూరు మార్కెట్ యాడ్ చైర్మన్ ఏపీ రవీంద్రాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు పోలిరెడ్డి, సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి, తెలుగుదేశం నాయకులు పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, శీలం నరసింహ గౌడ్, అమ్మవారి శాల యువజన కమిటీ దుగ్గిశెట్టి గురవయ్య, మాకం సుధాకర్ తదితరులు ఉన్నారు.

## మహిషాసుర మర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన. ఈశ్వరీదేవి అమ్మవారు

**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులో వెలసిన జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి ఆశ్రమం బద్వేలు. ఈరోజు జగన్మాత శ్రీ ఈశ్వరీదేవి శ్రీ మహిషాసురమర్దని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చినది ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సుబ్బరాయుడు స్వాముల వారుఉదయము నుండే విగ్నేశ్వర పూజ కుంకుమార్చన పూజ. పంచామృతాభిషేకము. నవగ్రహ పూజ నవగ్రహ హెూమము. శ్రీ మహిషాసుర మర్దనీ దేవి కి ఇష్టమైనటువంటి హెూమ కైకర్యములు నిర్వహించడం జరిగింది. భక్తులు ఉదయము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు తీసుకొన్నారు. ఈరోజు ప్రత్యేక ఉభయ దాతలుగా బాణాల శ్రీనివాసాచారి వీరి సతీమణి సావిత్రి కుమార్తె వెంకటరాధ కుమారుడు వెంకటరమణలు. సముద్రాల రాధాకృష్ణమూర్తి వీరి సతీమణి ప్రణీత కుమారుడు ఈశ్వర్ కుమార్తె గాయత్రీలు. దొంతంశెట్టి కిషోర్ కుమార్ వారి సతీమణి అనిలాదేవి కుమారుడు అఖిల్ కుమార్ చిన్ని చెంచురత్నం వీరి సతీమణి ప్రమీల దేవి వీరి కుటుంబ సభ్యులు ముమ్మడి నర్సిరెడ్డి వీరి సతీమణి సరస్వతమ్మ కుటుంబ సభ్యులు సింగంశెట్టి సుదీర్. వీరి సతీమణి చండీప్రియ కుటుంబ సభ్యులు .గాజుల పల్లె సంజీవరెడ్డి వీరి సతీమణి రాజేశ్వరి కుటుంబ సభ్యులు. పాపిలేటి శివ వీరి సతీమణి ప్రత్యూష కుటుంబ సభ్యులు కాలువ చెన్నయ్య వీరి సతీమణి సరిత కుటుంబ సభ్యులు. పెరుగు వెంకటయ్య వీరి సతీమణి నాగజ్యోతి కుమారులు విష్ణువర్ధన్ కుమార్తె మంజుల. దిండుకుర్తి సుబ్బరాయుడు వీరి సతీమణి సుజాత తల్లి వెంకటసుబ్బమ్మ కుమార్తె వెంకట కావ్య



మౌనిక కుమారుడు పీరయ్య. ఈరోజు ఇచ్చుటి ఏర్పాట్లు అన్ని కమ్మర వెంకట రాజేష్ చిన్న బ్రహ్మయ్య చారి సి వి నాగేశ్వరరావు కమిటీ సభ్యులతో పాటు మహిళా మండలి సభ్యులు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను చూసుకుని రి. తదనంతరము ఉభయ దాతలతో పాటు భక్త బృందానికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రము 6:30 నుండి అమ్మవారికి ప్రత్యేక పారాయణము కుంకుమార్చన కార్యక్రమము భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు అల్పాహారమును అందించడం జరిగినది.

## శ్రీ గజలక్ష్మి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దేవి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 10వ రోజు బుధవారం శ్రీవాసవీ కన్య కాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మ వారు శ్రీ గజలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు జరిగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి అలంకారాలను చూసి తరించారు. సాయంత్రం అలాగే అమ్మవారికి సహస్రదీపాలంకరణ సేవలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించినట్టు ఆర్యవైశ్య కమిటీ చైర్మన్ ఆరవేటిసుబ్బారావు, ఆలయఅర్చకులు లక్ష్మినరసింహ మూర్తి తెలిపారు.



కడప జిల్లా బద్వేల్ పట్టణంలో శ్రీ మహాలక్ష్మి దేవస్థానంలో విజయలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



బద్వేల్ పట్టణంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శ్రీ జగన్మోహిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని అంకాలమ్మ దేవస్థానము నందు దేవీ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోగా ఉత్సవాల్లో భాగంగా పదవరోజు శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో అంకాలమ్మ దర్శనమిచ్చారు. ఆశ్వీయుజ దశమి పదవ రోజు ఉదయాస్తమాన అంకాలమ్మ తల్లికి విశేష పూజల అనంతరం రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు పదవ రోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీ దేవి అలంకారంలో వాసవి మాతకు ఘన అభిషేకాలు

### బొమ్మల కొలువుతో శరన్నవరాత్రి ఉత్సవాలు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో బుధవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో 10వ రోజు భక్తిపూర్వకంగా నిర్వహించబడింది, ఉదయం నుంచి అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించగా, మూలవిరాట్ వాసవి మాతకు పంచామృతాభిషేకాలు చేశారు, భక్తులు పాల్గొని మంత్రోచ్చారణల మధ్య పూజాకార్యక్రమాల్లో చేశారు, సాయంత్రం వాసవి మాతను పార్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనార్థం అందించారు, ఈ సందర్భంగా ఆలయం శోభాయమానంగా అలంకరించబడింది, రాత్రివేళ బొమ్మల కొలువు నిర్వహించబడింది, మహిళలు, చిన్నారులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం మంత్రపుష్పం, దస మంగళహారతులు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారు ఊరేగింపు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో శ్రీ దేవి శరన్నరాత్రుల మహోత్సవములు దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు ఘనంగా జరుగుతున్నాయని మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. 10వ రోజు విజయదశమి సందర్భంగా శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారు అశేష జనవాహిని మధ్య పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి బద్వేల్ రోడ్డులో అరుగుల వద్ద ఉన్న జమ్మి చెట్టు వద్ద శమీ పూజోత్సవం నిర్వహించారు. ఈ పూజోత్సవంలో శ్రీ ఈశ్వరిదేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివకుమార స్వాములవారు,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ ఈశ్వరీ దేవి మఠం ముఠాధిపతి తమ్ముడు శ్రీ సంపత్ కుమార్ స్వామి, పూర్వపు మేనేజర్ కుమారుడు పిపిఎన్ ప్రసాద్ ,ఆలయ సిబ్బంది, భారీగా మహిళలు, యువకులు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో వైభవంగా దసరా ఉత్సవాలు

### పదవ రోజు గాయత్రీ దేవి అలంకారం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో బుధవారం పదవ రోజు ఉత్సవాలలో గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు.

**అమ్మవారిశాలలో**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా బుధవారం పదవ రోజు మెయిన్ బజార్ లోని అమ్మవారిశాల నందు వాసవాంబకు గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం శ్రీ నవగ్రహ హెూమము, శ్రీ దుర్గా హెూమము, శ్రీ ధన్వంతరి హెూమము, శ్రీ వాసవీ మాత మూల మంత్ర నిత్య హెూమం, ధన్వంతరి యంత్రార్చన, చండీ హెూమము, మహా పూర్ణాహుతి, రాత్రి సువాసినీ పూజ, దంపతి పూజ నిర్వహించారు. అదేవి ధంగా వాసవీమాతకు గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు.

**రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో**

స్థానిక శాస్త్రి నగర్ లోని రుణవిమోచనేశ్వర సమేత రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో పదవ రోజు బుధవారం గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం దీక్షా హెూమ పూర్వక నవగ్రహ శ్రీ దుర్గా సప్తశతి, చండీ హెూమము, మహా పూర్ణాహుతి, సాయంత్రం కుమారి పూజ, సువాసినీ పూజ నిర్వహించారు. రాత్రి అమ్మవారికి గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు.

**రామలింగేశ్వర స్వామి ఆలయంలో**

స్థానిక రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో యజ నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా పదవ రోజు బుధవారం అమ్మవారికి గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అభిషేకాలు, సాయంత్రం కుంకుమార్చన, ఉదయం స్వామి మరియు అమ్మ వారికి పంచామృతాభిషేకము కార్యక్రమములు ప్రసాద వితరణ నిర్వహించడంతో పాటు సాయంత్రం గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు.

**అగస్త్యేశ్వరాలయంలో**

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వరాలయంలో బుధవారం పదవ రోజు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రాత్రి గాయత్రీ దేవి మూలమంత్ర హెూమం నిర్వహించారు. అదే విధంగా భక్తుల సందర్శనార్థం మహిషాసుర మర్దిని దేవి అలంకారం, కుష్మాండ బలి, మహిష వద నిర్వహించారు.

**సూపర్ బజార్ రోడ్డులో**

స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం రాత్రి భక్తుల సందర్శనార్థం గాయత్రీ దేవి అలంకారం నిర్వహించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



సూర్య
KADAPA కడప జిల్లా
02 - 10 - 2025 గురువారం

# గాంధీ పోరాట స్ఫూర్తితో విభజన హామీలు సాధిద్దాం

## మత సామరస్యాన్ని కాపాడుకుందాం. డివైఎఫ్ఐ

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య పోరాటంలో జాతిని ఏకం చేసి పోరాడిన మహాత్మా గాంధీ స్ఫూర్తితో కడప ఉక్కును సాధించుకుందాం, మత సామరస్యాన్ని కాపాడుకుందాం అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్ తెలిపారు అక్టోబర్ 2 గాంధీజీ జయంతి పురస్కరించుకొని %ణ% డి వై ఎఫ్ ఐ అధ్వర్యంలో బాలాజీ నగర్ లోని నెహ్రూ యువకేంద్రం నందు గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో మతాల పేరుతో,కులాల పేరుతో గొడవలతో అధికారాన్ని చేపడుతూ వస్తున్నది అన్నారు.నాడు గాంధీకి జాతి సమైక్యత కోసం కృషి చేశాడు అన్నారు. మత సామరస్యాన్ని పాటిస్తూ వచ్చాడు అన్నారు.నేడు బీజేపీ దానిని పూర్తిగా విస్మరించింది అన్నారు.దేశాన్ని అంబానీ, అదానిలకు తాకట్టు పెడుతున్నది అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు పేరుతో హెచ్ 1బి వీసాల విషయంలో భారత్ పై అనేక ఆంక్షలు విధిస్తూ ఆధిపత్యం చెలాయిస్తున్న ఎక్కడా నరేంద్ర మోదీ నోరు మెదపలేదు అన్నారు.అమెరికా సామ్రాజ్య వాసానికి జేహుజూర్ అనడం తప్ప ఎక్కడా మాట్లాడిన దాఖలాలు లేవన్నారు.కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తు వస్తున్నది అన్నారు.దేశంలో నిరుద్యోగం పెరిగిపోతున్నది అన్నారు.ప్రదానంగా విభజన




హామీలలో కడప ఉక్కు పరిశ్రమ హక్కు అయిన కేంద్రం ఇక్కడ ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్నారు అన్నారు.రాష్ట్రానికి హోదా లేదు,రాయలసీమకు ప్యాకేజీ లేదు అన్నారు.లక్షల మంది యువకుల కల కడప ఉక్కు పరిశ్రమ అన్నారు.బీజేపీ కడప ఉక్కు పై నిర్లక్ష్యం వహిస్తున్నది అన్నారు.రాష్ట్రంలో ముగ్గురు ముఖ్యమంత్రులు కడప ఉక్కు కు మూడు శిలాఫలకాలు ఉన్నాయని అన్నారు.32 మంది ప్రాణ బలిదానంతో ఏర్పడ్డ విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారన్నారు.ఇప్పటికి విశాఖ ఉక్కు సొంత గనులు ఇవ్వలేదన్నారు.రాష్ట్రంలోని అధికార,ప్రతిపక్ష పార్టీలు కేంద్రం పై ఒత్తిడి తీసుకురావడం లేదు అన్నారు.నాడు గాంధీజీ కన్న కలలకు నేడు బీజేపీ పాలనకు పూర్తి విరుద్ధం అన్నారు.కడప ఉక్కు కోసం,విభజన హామీల కోసం,జాతి సమైక్యత కోసం,మత సామరస్యము కోసం ప్రతి ఒక్కరం పాటు పడదాం అన్నారు

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణం నందు బుధవారం వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ క్రిమి సంహారిక మందులు, తదితర వ్యవసాయ ఉత్పత్తులపైన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పాల్గొన్నారు. జీఎస్టీ తగ్గింపు వలన ధరలు తగ్గి రైతులకు లభించే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి అనిత, ఏఓ వరహరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి రత్నరాజు, ప్రొద్దుటూరు మండలం మరియు రాజుపాలెం మండలం రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించిన సచివాలయ ఉద్యోగులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల గ్రామ సచివాలయ ఉద్యోగులు బుధవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమం అనంతరం ఎంపిడిఓ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటి ఇంటి సర్వేల నుండి విముక్తి కల్పించాలన్నారు.గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఆత్మ గౌరవం పెంచేలా గ్రామ సచివాలయం నుండి మాత్రమే విధులు నిర్వహించేలా చేయాలన్నారు.గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్ కల్పించాలని,6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి గ్రామ వార్డు ఉద్యోగికి ఏ ఏ ఎస్ ద్వారా స్పెషల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలని అలాగేఅర్హత ఉన్న ప్రతి ఉద్యోగికి మాతృశాఖలో సీనియారిటీ లిస్ట్ ప్రకారం ప్రమోషన్స్ కల్పించాలని పేర్కొన్నారు.

## మేళ తాళాలతో కామిశెట్టి సుదర్శన్ దంపతులకు సన్మానం

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్ ఇంటి వద్ద వారు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించి, వారిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మరియు బద్వేల్ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి మరియు మాజీ అధ్యక్షులు, మండల అధ్యక్షుడు, గౌరవాధ్యక్షులు, కమిటీ సభ్యులు, మహిళా మండలి వారు ఘనంగా సన్మానించి,అనంతరం అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్ వీరి ధర్మపత్ని శ్రీమతి వాణి ను మేళతాళాలతో అమ్మవారి శాలకు ఊరేగింపుగా తొడుకొని పోయినారు



## కుంభకోణాలకు కేంద్రమైన ఆర్ సిపిం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ రద్దు చేయాలి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తప్పుడు కులాధ్రువీకరణ పత్రాలతో, ఒక్కో పోస్ట్ 35 లక్షలకు అమ్ముకాలు...కోట్ల రూపాయలు పంచుకున్న అప్పటి విద్యాశాఖ అధికారులు, ఆర్ సి ఏం యాజమాన్యం...అక్రమ ఉపాధ్యాయులకు ట్రేజరీ నుండి జీతాలు ఆపకుండా ఆర్ సిఏం నిస్సిగ్గుగా హై కోర్ట్ నుండి స్టే ఆర్డర్స్...ఆర్ సి ఏం అక్రమాలపై విచారణలో నిర్లక్ష్యం చూపుతున్న డిఈఓ, ఆర్ జే డి...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత సం. లో జరిగిన ఆర్సిఏం ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టుల నియామకంలో ప్రభుత్వం, హై కోర్ట్ ఉత్తర్వుల ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఆర్సిఏం యాజమాన్యం విద్యాశాఖ అధికారులతో కుమ్మక్కు అయ్యి ఒక చోట భర్తీ చేయాల్సిన పోస్టులను వేరు చోట్ల ఇష్టారాజ్యంగా నియామకాలు చేపట్టారన్నారు. దీనికోసం ఒక్కొక్కరి వద్ద 35 లక్ష రు. లకు పైగా దోచుకున్నారన్నారు. దీంట్లో ఆర్సిఏం యాజమాన్యం లో జాన్ హోటురి, సంబంటూరి సురేష్, ప్రభుత్వ అధ్యాపకుడు బాలరాజు ప్రభుత్వ, హై కోర్ట్ ఉత్తర్వులను తుంగలోకి తొక్కి అమ్ముకున్నరన్నారు. అదేవిధంగా ఈ అమ్మకానికి సహకరించిన అప్పటి ఆర్జె డి రాఘవరెడ్డి కి 40 లక్షలు, డిఈ ఓ మీనాక్షి కి 30 లక్షలు, డీ ప్యూటీ డి



ఈ ఓ రాజగోపాల్ రెడ్డి 25 లక్షలు రూపాయలు లంచంగా ఇచ్చారాని, దీనిపై ఇప్పటి డి ఈ ఓ షంషుద్దీన్ గారికి ఆధారాలతో ఫిర్యాదు చేశామని, కానీ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. డి ఈ ఓ తక్షణమే నోటిఫికేషన్ రద్దు కోసం సిఫార్సు చేయాలనీ డిమాండ్ చేశారు.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ ప్రజలకు టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజిస్తారని పదవ రోజు దశమితో విజయానికి సంకేతంగా దసరా పండు గను ఆనందోత్సాహాలతో జరుపుకుం టారన్నారు. ఈ దసరా పండుగ పులి వెందుల నియో జకవర్గ ప్రజలందరికీ ధనం, విజయం, ఆయురారోగ్యాలను కలుగజేయాలని, అన్ని రంగాలలో సమగ్రాభివృద్ధి సాధించాలని అమ్మవారిని వేడుకోవడం జరుగుతుందని తెలుపుతూ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దసరా పండుగ ప్రజల అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఇంట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అమ్మవారి దీవెనతో వర్ధిల్లాలని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచిన రోజే దసరా అని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేయూత అందిస్తోంది. ఇన్ని మంచి విజయాలు అందించిన ఈ విజయదశమిని సంతోషంగా జరుపుకుందాం. ప్రజా సంక్షేమం– రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న మంచి ప్రభుత్వానికి ప్రజలు మద్దతు, దుర్గమ్మ ఆశీస్సులు లభించాలని కోరుకోవడం జరుగుతుందని ప్రజలందరికీ భూమి రెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు

## దసరా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు నింపాలి

### దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** నేడు విజయదశమి పండుగను పురస్కరిం చుకొని ప్రతి ఇంట సుఖ శాంతులు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని అమ్మ వారిని వేడుకుంటూ ప్రతి ఒక్కరికి దసరా శుభాకాంక్షలు ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ప్రజల జీవితాలలో కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, దసరా పండుగ మనిషిని మంచిమార్గంలో నడిపించడానికి ఒక స్ఫూర్తిగా నిలుస్తూ, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ అత్యంత ఆనందంతో పండుగ జరుపుకోవాలని, తొమ్మిది రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్న ప్రజలు విజయదశమిని దసరా ఉత్సవాలు సంస్కృతిని ప్రతిబింబించేలా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కడప జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు ఎంపీ అవినాష్ రెడ్డి తెలిపారు.

## సామాజిక పింఛన్లను లబ్ధిదారులు సక్రమమంగా వినియోగించండి

### : టీడీపీ నాయకులు సూరా రామ సుబ్బారెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం పెండ్లి మరి పంచాయతీలో సామాజికపింఛన్ పంపిణీ గ్రామ పంచాయతీ సిబ్బంది, టీడీపీ నాయకులు సూరా రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా పింఛన్ లబ్దిదారులకు పలు సూచనలు ఇచ్చారు. పింఛన్ తీసుకున్న లబ్ధిదారులు ఆ సొమ్మును పొదుపుగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వెలర్సీ అధికారి అయ్యప్పటీడీపీ యువ నాయకులు సల్ల గళ్ళ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రు లకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ దసరా పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతీకార్యం సఫలీకృతం కావాలని కోరుటుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాలవారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలషించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కాంగ్రెస్ యువనేత వెన్నుపూస మధు రెడ్డి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నచికేత్ విశ్వనాథ్ గారిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ యువనేత వెన్నుపూస మధు రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతలు, అసాంఘిక కార్యకలాపాలు వంటి అంశాల పై ఆయనతో చర్చించారు. ప్రజల భద్రతా పరిరక్షణలో ఎస్పీగా విజయవంతం కావాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ప్రజల సంక్షేమం, అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణ పట్ల తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టిఐ చైర్మన్ లక్చుమయ్య, ఆడిటర్ శంకర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ అఖిల్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మహబూబ్ హుస్సేన్‌కు మాజీ ఎమ్మెల్యే నివాళి

### మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం శివపురం పంచాయతీ, భీమలింగయపల్లె మాజీ సర్పంచ్ మహబూబ్ హుస్సేన్ హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది, ఆ మరణ వార్త తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర వైస్సార్సీపీ పార్టీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి బుధవారం భీమలింగాయపల్లె గ్రామంలో ఉండే హుస్సేన్ ఇంటికి వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు జడ్పిటిసి భర్త ఏ.వి సుబ్బారెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షులు కేసి లింగన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, మూలే భరత్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ గల్లా నరసింహా రెడ్డి, సర్పంచ్ అన్నలూరు శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ మల్లేశ్వర రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైక్రో బయాలజీ విభాగంలో ఘనంగా ఆయుధ పూజ



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు వైద్య కళాశాల లోని మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్‌లో ఆయుధ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజను విభాగాధిపతి డా. నాగశ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “విభాగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, శ్రేయస్సుతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, సివిల్ అసిస్టెంట్ సర్జెన్స్, పీజీ విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్లు, అవుట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొని పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆసుపత్రి లోని ఇతర విభాగాల సిబ్బంది కూడా ఈ వేడుకకు హాజరై విజయదశమి శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## రాష్ట్రపతి పదవికే వన్నెతెచ్చిన రామ్‌నాథ్ కోవింద్

### ముదిరాజ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు దుడంరెడ్డి బాబు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** భారతదేశపు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చారని అఖిల భారతీయ కోలీ సమాజ్, ముదిరాజ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు దుడంరెడ్డి బాబు ముదిరాజ్ (ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు) అన్నారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో రామ్‌నాథ్ కోవింద్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి,అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా రెడ్డిబాబు మాట్లాడుతూ రామ్‌నాథ్ కోవింద్ భారతదేశపు 14 వ రాష్ట్రపతిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. 2017 జూలై 25 నుండి భారత రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. 1945వ సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన జన్మించారని, ఆయనకు 80వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకు పూర్వం వారు 2015 నుండి 2017 వరకు బీహార్ రాష్ట్రానికి గవర్నర్‌గా ఉన్నారని చెప్పారు. అయన 1994 నుండి 2006 వరకు భారత పార్లమెంటు సభ్యునిగా కూడా (రాజ్యసభ)పనిచేశారన్నారు. ఆయన్ను రాష్ట్రపతి అభ్యర్థిగా కేంద్రంలోని ఎన్.డి.ఎ ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. 2017 రాష్ట్రపతి ఎన్నికలలో అతను భారత 14వ రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. భారత రాష్ట్రపతి పదవినలంకరించిన అట్టడుగు వర్గంలో నుంచి ఇతను రెండవ వారన్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించక పూర్వం వారు 1993 వరకు,16 సంవత్సరాలపాటు ఢిల్లీ హైకోర్టు, సుప్రీం కోర్టులలో న్యాయవాదిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ కోలీ సమాజ్ ముదిరాజ్ సంఘం నాయకులు, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్ల పంచాయతీలో జరిగిన అభివృద్ధి జనసేన కార్యకర్తకు కనిపించడం లేదా?

### ధ్వజమెత్తిన నీటిసంఘం అధ్యక్షుడు తోటవెంకటయ్య, మాజీఉపసర్పంచ్ షరీఫ్



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీలో దాదాపు 70% వీధులో సిమెంట్ రోడ్లు సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు నిర్మించారు. మెయిన్ రోడ్డు మరమ్మతుల కారణంగా పైపులు పగిలిపోవడంతో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా వెంటనే పైప్లైన్ మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా చేసిన సర్పంచ్ యనమల సుధాకర్, అది అభివృద్ధి కాదా అని నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్య మాజీ ఉప సర్పంచ్ షరీఫ్ లు పేర్కొన్నారు. పంచాయతీలోని పూలవీధి, బెస్తవీధి, తంబాబావి వీధి, బలిజ కోట వీధుల్లో సిమెంట్ రోడ్డు నిర్మించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసిన సర్పంచ్ పై స్థానిక జనసేన కార్యకర్త శీలంశెట్టి లక్ష్మయ్య కనీస అవగాహన కూడా లేకుండా గ్రామపంచాయతీ లో అభివృద్ధి శూన్యమని స్టేట్మెంట్ ఇవ్వడం పై కళ్ళు ఉండి కూడా కనిపించవా ? అనివారు తీవ్రంగా విమర్శించారు. కాపు వీధిలో వర్షానికి నిలిచిన నీటిలో నిలబడి ఆ రోడ్డు పంచాయతీ కి వస్తుందా జిల్లా పరిషత్‌కు సంబంధించిందా అని తెలియకుండా ఫోటోకు ఫోజులిచ్చి స్టేట్మెంట్ ఇవ్వడం అతని అజ్ఞానమని వారు పేర్కొన్నారు. కాపు వీధిలో ఉన్న రోడ్డు రామాయపల్లి వరకు జిల్లా పరిషత్ కు చెందిన అని వాటి మరమ్మత్తులు గాని నూతనంగా నిర్వహించడం కానీ జిల్లా పరిషత్ చేయాల్సిన పని అని పంచాయతీకి సంబంధం లేదన్నారు. ఈ విషయాలు కూడా తెలుసుకోకుండా జనసేన కార్యకర్త లక్ష్మయ్య విమర్శించడం కళ్ళు ఉండి కూడా తెలుసుకోలేని వ్యక్తి అని వారు తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని విమర్శించాలని వారి పేర్కొన్నారు. లక్ష్మయ్య పంచాయతీ గురించి మాట్లాడే ముందు పంచాయతీలో ఎన్ని రోజులు ఉండేది ఆయన చెప్పాలన్నారు. గ్రామంలో ఉండకుండా ఎక్కడో తిరుగుతూ అప్పుడప్పుడు వచ్చి విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని వారుతెలిపారు. కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన పంచాయతీ గ్రాంట్ లో జనసేనకు గౌరవించి ఐదు లక్షల రూపాయలు సిమెంట్ రోడ్డు లక్ష్మయ్యకు ఇవ్వగా దాని 50 వేల రూపాయలకు అమ్ముకున్నది నిజమా కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిన్నం ప్రసాద్ వార్డు నెంబర్ దర్వేష్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని విజయ హైస్కూల్ లో 1992-1995 మధ్య విద్య నభ్యసించిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు బయాలజీ అబ్బవరం పెద్దిరెడ్డి,స్కూల్ డైరెక్టర్ విజయలక్ష్మి ,హిందీ పండిట్ షఫీ, రామయ్య, సోషల్ రామచంద్రా రెడ్డి, ఇక్బాల్, ఇంగ్లీష్ షఫీ, తెలుగు రామబ్రహ్మంలను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారు చేసిన ఉద్యోగాలను వ్యాపారాలను గురించి మాట్లాడుకున్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చంద్ర బాలిరెడ్డి, శివయ్య,పాపయ్య, ఎస్ శ్రీనివాసులు, కేవీ సుబ్బన్న, నాగేశ్వర్ రెడ్డి ఖాజావలి ,హాఫీజ్, శ్రీకాంత్ మరియు పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి గడియారం వితరణ చేసిన ఆలమూరు వెంకటస్వామి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని గ్రంథాలయ అధికారి ఆఫ్రిది మరియు జన విజ్ఞాన వేదిక నాయకులు దాదాపీర్, ఖాసీంవల్లిల ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు వచ్చిన పద్యాలను రాగయుక్తంగా పాడి గ్రంథాలయ పాఠకులను అలరించారు. ఈ పద్యాల పోటీ లలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆలమూరు వెంకటస్వామి పెన్ను, తినుబండారాలు బహూకరించారు. అదేవిధంగా గ్రంథాలయానికి గడియారం బహూకరించారు. గ్రంథాలయ అధికారి ఆఫ్రిది ఆలమూరు వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు మహమ్మద్ రఫీ, అబ్దుల్ హుస్సేన్ పాఠకులు పవన్, ఖదీర్ విద్యార్థులు మోక్షిత, ఐమన్,హర్ష, మునవ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని కళ్యాణ మహోత్సవం

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం దసరా వేడుకలలో భాగంగా గురువారం అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని కళ్యాణ మహోత్సవం మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడును ఆలయ కమిటీ పేర్కొన్నారు. సింహాద్రిపురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారు 10 వరోజు కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం స్వామివారికి ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఉభయదారులచే ప్రత్యేకపూజలు, మహిళలచే కుంకుమార్చన అనంతరం మాడవీధుల్లో పల్లకి వెంబడి మహిళల కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గురువారం విజయదశమిని పురస్కరించుకుని ఉదయం 9 గం లకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం తదనంతరం 11 గం.లకు అన్నదాన ప్రసాద కార్యక్రమం, సాయంకాలం 4 గం లకు స్వామి వారు పల్లకిలో బైపాస్ రోడ్డు అంగళ్లు మీదుగా ఆలయం వద్దకు చేరుకోనున్నారని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం కరుణ కటాక్షములు పొందాలని ఆలయ కమిటీ వారు కోరారు.

## గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా దేవీ నవరాత్రుల వైభవంతో ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ ప్రతిబింబిస్తుండగా, భక్తి భావంతో భక్తులు పరవశం పొందుతున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదవరోజు ఆశ్వీయుజ శుద్ధ దశమి రోజున గజలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పదవరోజు సాయంకాల సమయాన గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించగా, అలంకరణను ఆస్వాదిస్తూ భక్తజనం పులకరించి తన్మయత్నం పొందారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించారు.

# జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం

## వ్యవసాయ పనిముట్లపై జీఎస్టి తగ్గింపు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జిఎస్టి 2.0 లో భాగంగా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై జిఎస్టి 2.0 తగ్గింపు రైతులకు డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో జిఎస్టివో రవి కిషన్, మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి,ఉద్యానవన అధికారి రామకృష్ణ,వెటర్నరీ ఏపీఎం ఐపి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిఎస్టివో రవి కిషన్ మాట్లాడుతూ వ్యవసాయం దాని అనుబంధ రంగాలు సంబంధించి సూక్ష్మ పోషకాలు వ్యవసాయ పరికరాలు ట్రాక్టర్ మరియు ఎరువుల ముడిసరుకుపై 18 నుంచి 5% తగ్గించడమైనదని ఇది రైతులకు పెట్టుబడి ఖర్చులో కొద్దిగా మినహాయింపు ఉంటుందని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ఎరువుల ముడి సరుకుల పైన 18 శాతం నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గింపు వల్ల ఎరువులు ధరలు తగ్గుతాయని అలాగే సూక్ష్మ పోషకాలు 12 శాతం నుంచి ఐదు శాతానికి ట్రాక్టరు మరియు వ్యవసాయ పరికరాలు పైన 12 నుంచి ఐదు శాతం జిఎస్టి తగ్గింపు వల్ల ధరలు తగ్గుతాయని దీనివల్ల రైతులకు ధరలు తగ్గుతాయని దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు చరణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్, రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోపవరం గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, రేషన్ సరుకుల స్మార్ట్ కార్డులను మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, టిడిపి యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ పట్నం లక్ష్మణ్, రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాస్ ఆచారి, పల్లె గురివిరెడ్డి, మల్లెల భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లా బకాష్, కొండయ్య, వెంకట రాముడు, ఆదినారాయణారెడ్డి, అల్తాప్, మళ్ళారెడ్డి, ఓబుళరెడ్డి, మిలిటరీ చంద్ర కులాయిరెడ్డి, పుల్లయ్య, నాగరాజు ఆచారి, గంగా సుధాకర్ యాదవ్, డీలర్ శ్రీను, స్టేట్ శ్రీను, అంజి, డీలర్ భాస్కర్, బాలయ్య, మాజీ ఎంపిటిసి సుబ్బరావు, డిష్ బాషా, సుబ్బా, శ్రీను, రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పైన రైతులకు అవగాహన కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి



**కమలాపురం మేజర్‌న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాక్టర్లు, వ్యవసాయ ఉపకరణాల,పాడి రైతులకు సంబందించిన ఉపకరణాల పై జీఎస్టీని 5 శాతం వరకు తగ్గించాయని ఈ తగ్గింపును రైతులు వినియోగించుకోవాలని డిప్యూటీ అసిస్టెంట్, పీఎం రత్నపుష్పమ్మ, జిఎస్‌టిఓ,జ్ఞానేశ్వరి, సూచించారు. మండలంలోని రైతసేవా కేంద్రంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ వ్యవసాయ యంత్ర ఉపకరణాలు,స్ప్రేయర్ల పై జిఎస్టి12 శాతం నుంచి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 12 రకాల బయో పేస్టిసైడ్స్ 7 శాతం తగ్గించడం జరిగిందన్నారు.కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తగ్గించిన రేట్లకు కొనుగోలు చేసుకుని రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మరియు కమర్షియల్ టాక్స్ ఆఫీస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# మోడీ వరుస విజయాలు ఓట్ల చోరీ ఫలితమే

## ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మోడీ వరుస విజయాలు ఓట్ల చోరీ ఫలితమే అని ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. బుధవారం ఆయన ఏపీసీసీ ఛైర్మన్ షర్మిల ఫిర్యాదు మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు నాడీ ఓటరు జాబితా పై సమగ్రంగా రాహుల్ గాంధీ అధ్యయనం చేశారని, తద్వారా దేశం మొత్తం బిజెపి ఎన్నికలలో గెలుస్తుందంటే అది కేవలం ఓట్లు చోరీతోనే గెలిచిందని రాహుల్ గాంధీ సాక్షాలతో సహా నిరూపించారని వివరించారు. ప్రజలందరికీ బిజెపి ఎలా ఓట్ల చోరీ చేసిందో తెలియజేస్తామన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరగాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందన్నారు. ఎన్నికలు సరైన విధానంలో జరిగినప్పుడు ఇలాంటి పరిణామాలే దేశంలో తలెత్తుతాయని, ఈవీఎం మిషన్లు హ్యాక్ చేసి, డూప్లికేట్ ఓట్లు నమోదు చేసుకొని, దొంగ ఓట్లను బిజెపి బనాయించిందని ఆరోపించారు. ప్రజలు ఎవరిని ప్రధానిగా చూడాలనుకుంటున్నారో సూ స్పష్టంగా తెలియ వస్తుందని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరికి తెలిసే విధంగా, సామాజిక మాధ్యమాలు, పత్రికలు, కరపత్రాల ద్వారా, టీవీల ద్వారా ఓటు చోరీని ప్రజలకు తెలియజేస్తామని తెలియచేశారు.

# ఎస్పీని కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నచికేత్ విశ్వనాథ్‌ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా, పులివెందుల, తొండూరు మండల తెదేపా నాయకులు మల్లికార్జున రెడ్డి, విశ్వనాథ్ రెడ్డిలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా శాంతి భద్రతలు, చట్ట సువ్యవస్థ మరింత బలపడాలని కోరుతూ, ప్రజల భద్రతా పరిరక్షణలో ఎస్పీ విజయవంతం కావాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు.ప్రజల సంక్షేమం అభివృద్ధి శాంతి భద్రతల పరిరక్షణ పట్ల తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మర్యాద పూర్వకంగా తెలిపారు.లి ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెను పల్లె లో స్వస్తి నారి శాశక్త పరివార అభియాన్



**కలసపాడు మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 17 వ తేదీనుండి అక్టోబర్ 2 వతేది వరకు మన దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పుట్టిన తేదీ సందర్భంగా మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుందని అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చెన్నుపల్లి గ్రామ పంచాయతీ కార్యలయం లో లాంఛనంగా చెన్నుపల్లి సర్పంచ్ నవీన్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ సాయితేజ స్తానిక క్లినిక్ సిబ్బంది ఎం ఎల్ హెచ్ పి శ్రీవాణి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి పాల్గొన్నారు.ముందు అందరూ కలసి ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ సాయితేజ మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం ప్రాధాన్యత గురించి చెబుతూ ఈ శిబిరం లో అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ లక్షణాలు గుర్తించటం, గర్భవతులకు, బాలింతలకు పోషకాహారం, వ్యాధి నిరోధక టీకాలు వేయటం జరిగిందని అలాగే స్థానిక అంగన్వాడీ సిబ్బంది కలసి సర్పంచ్ నవీన్ కుమార్, వైద్యాధికారి గర్భ వతులకు పోషకాహారం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామ తీర్థం, ఎం ఎల్ హెచ్ బిలు, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

# చెన్న కేశవస్వామి ఆలయంలో ధనలక్ష్మి దేవి అలంకారం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాలలో భాగంగా స్ధానిక పాత మార్కెట్ లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో గత సోమవారం నుండి అంగరంగ వైభవంగా ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా పదవ రోజు బుధవారం గాయత్రీ దేవి అలంకారం నిర్వహించారు. ముందుగా ఉదయం ఆలయంలో ప్రత్యేక హెూమాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం గాయత్రీ దేవి అలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవి అలంకారం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:**స్ధానిక పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలలో భాగంగా బుధవారం పదవ రోజు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ చండీ హెూమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. రాత్రి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద 80 లక్షలతో పనులకు ప్రతిపాదనలు




**చెన్నూరు, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద మండలంలోని గుర్రంపాడు, నజీర్ బేగ్ పల్లెల్లో మౌలిక వసతులకై ఎనభై లక్షలు రూపాయలతో ప్రతిపాదనలు పంపుతున్నట్లు డిడిఓ మైథిలి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె బుధవారం మాట్లాడుతూ ఏ గ్రామంలోనైనా ఎస్సీ వర్గానికి చెందినవారు 40% ఉంటే ఈ పథకం అమలు చేయనున్నట్లు తెలిపారు.దీనికోసం గుర్రంపాడు,నజీర్ బేక్ పల్లెలో 1000 మందికి గాను 400 మంది ఎస్సీ వర్గానికి చెందినవారు ఉన్నట్లు వివరించారు. అందుకోసం ప్రభుత్వం మౌలిక వసతుల్లో భాగంగా పారిశుద్ధ్యము,డ్రైనేజీలు, అంగన్వాడీ ప్రహరీ గోడల నిర్మాణం,తదితరు పనులలో ప్రాధాన్యతాపరంగా పిఎం ఆదర్శ గ్రామ యోజన కింద 20 లక్షలు మంజూరు చేస్తుందన్నారు.మిగతా మొత్తం 60 లక్షలు ఏదో ఒక పథకం కింద నిధులు విడుదల చేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు,ఏఈఆర్డబ్ల్యూఎస్‌ఉమామహేశ్వరరావు, పంచాయితీరాజ్ ఏఈ విష్ణువర్ధన్,సర్పంచ్ చెల్లా ప్రమీల, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొలం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం టేకురుపేట గ్రామానికి చెందిన ముత్యాల చెన్నయ్య అనునతను కాశినాయన మండలం, బాలయపల్లి గ్రామ పొలాలలో 1.5 ఎకరా పొలం ఇప్పిస్తానని సుంకేసులపల్లి గ్రామం, అప్పలరౌతు భాగ్యలక్ష్మి అను ఆమెను నమ్మించి ఆమె వద్ద నుండి ఒకటిన్నర సం. క్రిందట 5 లక్షలు డబ్బు తీసుకుని ఇప్పటికీ పొలం గానీ, తీసుకున్న డబ్బు గాని తిరిగి ఇవ్వలేదని 1 వ తేదీ బుధవారం పోరుమామిళ్ల స్టేషన్ కి వచ్చి పిర్యాదు ఇవ్వగా పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏఎస్ఐ మూర్తి అతడి పైన కేసు నమోదు చేశారు.